మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 232 | కర్నూలు | ఆదివారం సెప్టెంబర్ 21 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను

శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ.. డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్

9848334101
8333000509

# రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

## చెత్తపన్ను తొలగించమే కాదు..రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా
## మాచర్లలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు




పల్నాడు,సెప్టెంబర్20(శ్రీచక్ర) :రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జీఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు- చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారు. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు.మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు- ఎనర్జీ ప్లాంట్లు- ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో ఎ÷-లాంట్లు- నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ-గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్య్రం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ




నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷-లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# తిరుమల శ్రీవారికే శఠగోపం

## స్వామివారి పరకామణి దోపిడీ
## ఎక్స్ వేదికగా వైకాపా నేతలపై లోకేశ్ విమర్శలు



అమరావతి,సెప్టెంబర్20(శ్రీచక్ర) : వైకాపా గజదొంగలు శ్రీవారి సొత్తూ దోచుకున్నారు. వందకోట్ల పరకా'మనీ' దొంగ వెనుక ఆ పార్టీ నేతలు ఉన్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. శ్రీవారిని కూడా దోపిడీ చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ మేరకు వీడియోను 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ మార్చారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు- జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్.. చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. రూ.కోట్ల విలువైన సొత్తు కొల్లగొట్టారు. ఆ డబ్బులు రియల్ ఎస్టేట్‌లో పెట్టు-బడులు పెట్టారు. తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు రూ.వందల కోట్లు- రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు తితిదే ఛైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతడి మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి యత్నించారు. అధికార అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూను కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్లొద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దని.. నాడు చంద్రబాబు బతిమాలి చెప్పినా జగన్ వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామి. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసికూడా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు.

# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

## అదే మనకు అతిపెద్ద శత్రువు
## విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం
## ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక



గాంధీనగర్,సెప్టెంబర్20(శ్రీచక్ర) : హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నామన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# మద్యం ముడుపుల కుంభకోణం

## షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు సొమ్ము
## చెన్నై,హైదరాబాద్‌లో ముగిసిన సిట్ సోదాలు

అమరావతి,సెప్టెంబర్20(శ్రీచక్ర) : మద్యం ముడుపుల కుంభకోణంలో చెన్నై, హైదరాబాద్‌లో సిట్ అధికారుల సోదాలు ముగిశాయి. చెన్నైలో మూడు కంపెనీల్లో శనివారం మధ్యాహ్నం వరకూ సోదాలు జరిగాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డికి చెందిన మొత్తం 8 కంపెనీలు, ఆయన నివాసాలు రెండింటిపై సిట్ దాడులు చేసింది. ఇందులో భాగంగా కీలక డేటాను సిట్ బృందం స్వాధీనం చేసుకుంది. చెన్నైలో ఆయా కంపెనీలకు చెందిన బ్యాంక్ లావాదేవీలు చూసే అకౌంటెంట్లు-, ఆడిటర్లను విచారణకు రావాల్సిందిగా నోటీ-సులు ఇవ్వాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంలో సునీల్ రెడ్డి కంపెనీలపై నిర్వహించిన సోదాల్లో వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలకు నగదు బదిలీ అయినట్లు- అధికారులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగానే సిట్ బృందాలు చెన్నై, హైదరాబాద్‌లో అనిల్ రెడ్డి నివాసాలు, కంపెనీలపై సోదాలు చేపట్టింది. చెన్నైలోని ఆల్వార్ పేట, విజిపి లేఅవుట్‌లోని అనిల్ రెడ్డి నివాసాలపైనా దాడులు నిర్వహించాయి సిట్ బృందాలు. మద్యం ముడుపులను బ్లాక్‌ను వైట్‌గా మార్చుకునేందుకు ఈ కంపెనీల ద్వారా విదేశాల్లోని షెల్ కంపెనీలకు పంపారని సిట్ భావిస్తోంది.2019 నుంచి 2024 వరకు ఏడు బృందాలు ఈరోజు రాత్రికి విజయవాడ చేరుకునే అవకాశం ఉంది. ఆది, సోమవారాల్లో డేటాను విశ్లేషించి తదనంతర దర్యాప్తును చేపట్టాలని సిట్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. సన్నిహితులు, సమీప బంధువులను సిట్ సరౌండ్ చేయడంతో వైసీపీ, తాడేపల్లి ప్యాలెస్‌లో ఉక్కపోత నెలకొంది.

# రాజమండ్రి వాసులకు శుభవార్త

## తిరుపతికి నేరుగా విమానసర్వీస్
## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



న్యూఢిల్లీ,సెప్టెంబర్20(శ్రీచక్ర) : రాజమహేంద్రి ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. తిరుపతికి నేరుగా ఇక విమానసర్వీసు నడపాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధానిగా పేర్కొనే రాజమహేంద్రవరం, ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య కొత్త విమాన సర్వీసు ప్రారంభం కానుండటంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి ఈ మార్గంలో అలయన్స్ ఎయిర్ విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 1న ఉదయం 9.25గంటలకు తిరుపతి నుంచి రాజమహేంద్రవరం విమానం చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణం ఉదయం 10.15గంటలకు ఉంటుందని తెలిపారు. గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు వారంలో మూడు రోజుల పాటు- సర్వీసులందిస్తాయని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ కొత్త విమాన సర్వీసు ఉదయం 07:40 గంటల కు తిరుపతి నుంచి బయల్దేరి ఉదయం 9.25గంటలకు రాజమహేంద్రవరం చేరుకొని.. తిరిగి అక్కడ ఉదయం 9.50గంటలకు బయల్దేరి 11.20గంటలకు తిరుపతి చేరుకోనుంది.ఈ కొత్త సర్వీసు ప్రాంతీయ కనెక్టివిటీ-ని పెంచడమే కాకుండా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొనే భక్తులకు ఎంతో ఉపయుక్తం కానుందన్నారు. కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ అన్న సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా ఈ సర్వీసును ఏర్పాటు- చేయడం జరిగిందన్నారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

9 మంది ఐఏఎస్‌ల బదిలీ

అమరావతి, సెప్టెంబరు 20 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొమ్మిది మంది ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బదిలీ అయిన అధికారులు వీరే..

ఏపీ జెన్కో ఎండీగా నాగలక్ష్మి
ఆర్ అండ్ ఆర్ డైరెక్టర్‌గా ప్రశాంతి
స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీగా బీఆర్ అంబేద్కర్
ఎక్సైజ్ డైరెక్టర్‌గా చామకుర్తి శ్రీధర్
సీఆర్డీఏ అదనపు కమిషనర్‌గా భార్గవ్ తేజ
కృష్ణా జాయింట్ కలెక్టర్‌గా మల్లవరపు నవీన్
ఖాదీ గ్రామీణ పరిశ్రమల సీఈఓగా కట్టా సింహాచలం
నెల్లూరు జాయింట్ కలెక్టర్‌గా ముగిలి వెంకటేశ్వర్లు
రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శిగా మల్లిఖార్జున



# సంపాదకీయం

## పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికన్‌లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవుతున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోంది. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోంది. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టె÷- కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుంది. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమితమయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు- 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగింది. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇది సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియంత్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలు న్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు- అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామకాలను నెమ్మదించేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు-బడులు మందగించాయని వివరించారు. వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు- ద్రవ్యోల్బణం పెరుగుతోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మందగమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతోపాటు- ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు- మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందుకోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008-09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుంది. వచ్చే ఏడాదికాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా వేశారు. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవచ్చని జాండీ వివరించారు. వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లు గా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ... ఈ ఏడాది తొలి త్రైమాసికం జనవరి-మార్చి లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగింది. ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉంది.

## మహిళలకు ఆర్థికపరిపుష్టితోపాటు ఆరోగ్య పరిపుష్టి అవసరం స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వరదయ్యపాలెం,సెప్టెంబర్ 20(శ్రీచక్ర):కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య సంరక్షణ కొరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ-స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరదయ్యపాలెం సర్పంచ్ జ్యోతి పేర్కొన్నారు.శనివారం వరదయ్యపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఈఓ బసిరెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం పై ప్రతిజ్ఞ చేయించారు.కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత మహిళలకు ఆర్థిక పరిపుష్టితోపాటు ఆరోగ్యపరిపుష్టి కూడా అత్యంత ఆవశ్యకమనే సదుద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.సెప్టెంబర్ 17 నుండి మండల పరిధిలో గల పంచాయతీలలో పి.హెచ్.సి ల నందు అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ,ఇటువంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ ద్వైత మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో రోజుకు ఒక ఆయుష్మాన్ ఆరోగ్య భవన్ నందు స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.మహిళలల ఆరోగ్య సమస్యలు,రక్తపోటు, మధుమేహం, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ వంటి వారికి, స్క్రీనింగ్,మానసిక వ్యాధులకు కౌన్సిలింగ్,క్షయ వ్యాధులకు పరీక్ష మరియు చికిత్స, వయోవృద్ధులు,కిశోర బాలికలకు వైద్య పరీక్షలు, మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు,పోషకాహారం గురించి అవగాహన కల్పించుట,రోగులకు అవసరమగు పరీక్షలు నిర్వహించి మందుల ఇచ్చుట, అవసరమైన వారిని మెరుగైన చికిత్స కొరకు వేరే హాస్పిటల్స్ కు పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే మందులపై చిన్న చూపు తగదని, ప్రపంచానికి కరోనా మందును సరఫరా చేసిన ఘనత మనదేశానికి ఉందని అన్నారు.పారిశుధ్యం పై ప్రస్తావన తెస్తూ,దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని,గోవర్ధనపురంలో ప్రతి ఆదివారం రోడ్డు పైనే చేపలు విక్రయం,చికెన్,మాంస విక్రయ దుకాణముల నుండి వచ్చే మురుగు నీరు రోడ్డు పై ప్రవహించే విధంగా ఉండడం,ఇళ్ల ముందు డ్రైనేజీ పూడ్చడం,మురికి నీటి కాలువలో త్రాగు నీటి పైపు లైన్ ఉండడం,నిరూపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ జ్యోతి,వార్డు మెంబెర్లకు,అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలకు వైద్య సేవలు అందించినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సిద్దలయ్య, మోహన్,మునిభూషణమ్మ,బీజేపీ నాయకులు సిద్దలయ్య, పురుషోత్తం,సి హెచ్ ఓ కృష్ణంరాజు, వైద్యసిబ్బంది,అంగన్వాడీ శిల్ప,సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకంపై అవగాహన





కోట సెప్టెంబర్ 21 (శ్రీచక్ర):కోట మండలంలోని దళితవాడలో శనివారం మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం కార్యక్రమం తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ ఏ ఎమ్ సి చైర్మన్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సెప్టెంబర్ 17వ తేది నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం జరుగుతుందని,అదేవిధంగా వైద్యంపై అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు రమేష్ బాబు,అంబరీష్,కోట బిట్ 1 ఎంపీటీసీ దారా సురేష్,టీడీపీ కోట మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి. కోటేశ్వరరావు,మైనార్టీ నాయకులు నాయబ్ రసూల్,వైద్య సిబ్బంది,ఏ ఎన్ ఎమ్ లు,గర్భిణీలు,బాలింతలు, తదితరులు పాల్గొన్నారు

## ఉల్లి రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు అన్నివిధాలా కృషి చేస్తున్నారు.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్



కర్నూలు, సెప్టెంబర్ 20 (శ్రీచక్ర): కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల దాడులు..



జీలుగుమిల్లి సెప్టెంబర్ 20( శ్రీ చక్ర)విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ . హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల ప్రకారం పి. మహేష్, రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఏలూరు వారికి రాబడిన సమాచారం మేరకు ఏలూరు జిల్లాలో విజిలెన్సు, రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఎరువులు షాపులు ఆకస్మిక తనిఖీ చేయగా జీలుగుమిల్లి మండలం లోని జీలుగుమిల్లి లో (1) మేస్సేర్స్ విజయ ట్రేడర్స్ (2) మేస్సేర్స్ సాధు ట్రేడర్స్ మరియు (3) మేస్సేర్స్ స్వర్ణాంధ్ర ఎరువుల డిపో ల నందు తనిఖీ చేయగా మేస్సేర్స్ విజయ ట్రేడర్స్ నందు ఎరువుల లైసెన్స్ లేనందున మరియు రు.3,52,113/- విలువ కలిగిన 3.631 టన్నుల ఎరువులు వ్యత్యాసము గుర్తించి వాటిని సీజ్ చేసి షాపు యజమాని పై క్రిమినల్ కేసు నమోదు చేయడమైనది మరియు మేస్సేర్స్ సాధు ట్రేడర్స్ నందు రు.1,89,410/- విలువ కలిగిన 19.800 టన్నుల ఎరువులు వ్యత్యాసము గుర్తించి వాటిని సీజ్ చేసి షాపు యజమాని పై నిత్యావసరాల చట్టం 1955 ప్రకారం 6(ఎ) కేసు నమోదు చేయడమైనది. ఈ తనికీ విజిలెన్సు డి.ఎస్.పి. సింగులూరి వెంకటేశ్వర రావు, విజిలెన్సు ఏవో జి. వీరయ్య, విజిలెన్సు విజిలెన్సు ఎస్సై సిహెచ్. రంజిత్ కుమార్, జీలుగుమిల్లి మండల వ్యవసాయ శాఖాధికారి గంగాధర్. మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు



## ఆరోగ్య మౌళిక సదుపాయాలతో భాగస్వామ్యం కావాలి...: ఐసీడీఎస్ మునికుమారి వెల్లడి...,





కోట సెప్టెంబర్ 21 (శ్రీచక్ర): ప్రతిఒక్కరు ఆరోగ్య మౌళిక సదుపాయాలతో భాగస్వామ్యం కావాలని కోట ఐసీడీఎస్ మునికుమారి తెలిపారు.ఈ సందర్బంగా శనివారం కోట మండలంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద పిచ్చి మొక్కలు ఉండడంతో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభివాన్ లో భాగంగా కార్యాలయ చుట్టూ పరిసర ప్రాంతాల్లో సిడీపీఓ మునికుమారి ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను ట్రాక్టర్ బ్లేడ్ తో తొలిగించారు.కోట పట్టణంలో పంచాయతీ సెక్రటరీ నెలవల.రాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక కోట పంచాయతీ ఆధ్వర్యంలో చెత్తను తొలిగించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన 75వ జన్మదిన వేడుకల్లో భాగంగా భారతదేశ అంతట మహిళలు,పిల్లలు ఆరోగ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో చేపట్టిన స్వస్థ నారి ససత్త పరివార్ అభియాన్ అనే ప్రచారాన్ని సెప్టెంబర్ 17వ తేదీ ప్రారంభిచారు.ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించాలని ప్రభుత్వ దీర్ఘకాలిక దృక్పథంలో భాగంగా ఈ ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో వేలాది ఆరోగ్య శిబిరాలు,పోషకాహార ఆధారిత అవగాహన,స్థానిక ఆరోగ్య మౌలిక సదుపాయాలతో భాగస్వామ్యం ఉన్నాయన్నారు.ఈ ప్రచారం సకాలంలో జరిగింది ఎందుకంటే భారతదేశం మహిళల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో పురోగతి సాధించినప్పటికీ,కీలక సూచికలు రాష్ట్రాల అంతట విస్తృత అసమానతలను చూపిస్తున్నాయన్నారు.

## జిల్లాలో పోలీస్ శాఖలలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర ? స్వచ్ఛ దివస్




సెప్టెంబర్ 20-:ప్రతీ మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛ ఆంధ్ర ? స్వచ్ఛ దివస్" కార్యక్రమం నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగింది. జిల్లా పోలీస్ అధికారి సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్లు, వర్గాధికారుల కార్యాలయాలు, ఉప విభాగాధికారుల కార్యాలయాలు, జిల్లా పోలీస్‌కార్యాలయం,మోటారు వాహనవిభాగం,రిజర్వు అధికారి కార్యాలయం, ఆయుధ విభాగం, సమావేశ మందిరం, నేర విచారణ విభాగం, ప్రత్యేక శాఖ, పాస్‌పోర్ట్ విభాగం, సైబర్ నేర విభాగం వంటి అన్ని యూనిట్లలో సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు చిన్న గుంతలను పూడ్చి పరిసరాలను శుభ్రపరిచారు."మన ఇల్లు లాగానే మన కార్యాలయాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని, స్వచ్ఛ ఆంధ్ర ? స్వచ్ఛ దివస్ ద్వారా పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి తోడ్పడతామని" పోలీసులు సంకల్పం వ్యక్తం చేశారు.


## మహానంది మండలంలో పాలేరు వాగు ఉధృతి

### ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచనలు

నంద్యాల సెప్టెంబర్ 20-మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి పంచాయతీ పరిధిలోని ఎంసీ ఫారం గ్రామ సమీపంలో పాలేరు వాగు శనివారం రాత్రి కురిసిన వర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వాగును మండలాధికారులు ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌల, ఈఓఆర్డీ నాగేంద్రుడు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు, వాహనదారులు ప్రాణాలపైపడి వాగును దాటేందుకు ప్రయత్నించకూడదని హెచ్చరించారు. వాగు ప్రవాహం తగ్గేవరకు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, మహానంది పంచా యతీ కార్యదర్శి, గోపవరం, మహానంది వీఆర్వోలు తదిత రులు పాల్గొన్నారు



## కాశిరెడ్డి నాయన సమాధి మందిరానికి అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కి వినతి పత్రం సమర్పించిన... ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాప్ రెడ్డి



అమరావతి, సెప్టెంబర్ 20(శ్రీచక్ర): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పరిధిలోనికాశిరెడ్డినాయన సమాధి మందిరం విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ప్రదేశమని, అక్కడికి భక్తులు, యాత్రికులు పెద్ద సంఖ్యలో రానుండటంతో తగిన సదుపాయాలు ఏర్పాటుచేయడం అత్యవసరమని అందుకు అటవీ శాఖ అనుమతులు అవసరమని, కేంద్ర ప్రభుత్వంతోసమన్వయంచేసిఅవసరమైన ఫారెస్ట్ క్లియరెన్స్ ఇప్పించ వలసినదిగా శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో ఉపముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసి ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సం ఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాపరెడ్డి విజ్ఞప్తి చేసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం స్వీకరించిన మంత్రి పవన్ కళ్యాణ్ సమస్యపై సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బిర్రు ప్రతాప్ రెడ్డి తెలియజేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లాలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం చేపట్టిన పోలీసులు



కర్నూలు, సెప్టెంబర్ 20 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం " నిర్వహిస్తుంది.మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని , పర్యావరణాన్ని కలుషితం చేసే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ రోజు మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని సబ్ డివిజన్లు, పోలీసు హెడ్ క్వార్టర్స్ , సర్కిల్ పోలీస్ స్టేషనులు , పోలీస్ స్టేషన్లలో స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.పోలీసుస్టేషన్ లోపల , ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ స్థాయి అధికారులు , సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలు చేస్తా.. అలసత్వం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తా

### సచివాలయ ఉద్యోగులకు కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరిక



కర్నూలు, సెప్టెంబర్ 20 (శ్రీచక్ర): నగరంలోని సచివాలయాలను ఇకపై ఆకస్మిక తనిఖీలు చేస్తా, విధుల్లో అలసత్వం వహిస్తున్నట్లు కనబడితే కఠినంగా వ్యవహరిస్తా' నని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సచివాలయ కార్యదర్శులను హెచ్చరించారు. శనివారం ఆయన సంకల్ బాగ్ 123, 124వ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 123వ సచివాలయంలో ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో జాప్యంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. కార్యదర్శులు బయటకు ఎక్కడికి వెళ్ళినా తప్పనిసరిగా మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు అడిగినా సమాచారాన్ని స్పష్టంగా, సంయమనంతో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే, విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్ పోటీలకు హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

మంత్రాలయం , సెప్టెంబర్ 20,(శ్రీచక్ర) : రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్ పోటీలకు మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు నరసింహ రాజు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు అథ్లెటిక్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్ పోటిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంత్రాలయం విద్యార్థులు అండర్ –16 షాట్ పుట్ విభాగంలో పదవ తరగతి విద్యార్థి వినయ్ కుమార్ రెండవ స్థానంలో,60 మీటర్స్ రన్నింగ్ విభాగంలో విశ్వనాథ్ గౌడ్ రెండవ స్థానంలో రావడంతో జూనియర్ అథ్లెటిక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపీక కావడం జరిగిందన్నారు. ఈ పోటీలు ఈనెల 24 నుండి 26 వరకు ఏలూరు జిల్లాలో స్టేడియంలో జరుగుతాయన్నారు. జూనియర్ అథ్లెటిక్ పోటీలకు విద్యార్థులు ఎంపిక పట్ల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విటోభ రావు , మరియు ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శివశంకర్, రామదాసు, హరి, బసవరాజు రామకృష్ణ విద్యార్థులను అభినందించారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించడంతో పాటు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి











కర్నూలు, సెప్టెంబర్ 20 (శ్రీచక్ర): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించడంతో పాటు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలని కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ను ఆదేశించారు..శనివారం కృష్ణగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, సచివాలయంను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను తనిఖీ చేస్తూ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?? ఈరోజు ఎంత మంది వచ్చారు?? అనే వివరాలను కలెక్టర్ హెడ్ మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు వలసలు వెళ్తున్న సమయంలో పిల్లలను కూడా వారితో తీసుకొని వెళ్తే మీరు విద్యార్థుల తల్లి తండ్రుల వద్దకు వెళ్ళి పిల్లవాడిని ఆ విధంగా పిల్చుకొని వెళ్తే చదువు దెబ్బతింటుందని, చదువుకుంటే మంచి స్థానంలో ఉంటారు అని అవగాహన కల్పించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు... వంట గదిని పరిశీలిస్తూ ఈరోజు ఏ భోజనం చేశారు ?? మెనూ ప్రకారమే భోజనం చేస్తున్నారా?? అని కలెక్టర్ వంట సిబ్బందిని ఆరా తీశారు .. కలెక్టర్ స్వయం గా వండిన అన్నం, స్వీట్ పొంగల్ రుచి చూసి మరింత ఉడికించాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల తల్లి తండ్రులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ ఉపాధ్యాయులు ప్రతిరోజు పాఠశాలకు వస్తున్నారా ?? పిల్లలకు ఏ విధంగా పాఠాలు చెబుతున్నారు?? ఏమైనా సమస్యలు ఉన్నాయా ?? అని కలెక్టర్ విద్యార్థుల తల్లి తండ్రులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలు ఏ విధంగా చెబుతున్నారు??? అర్థమయ్యే రీతిలో చెబుతున్నారా?? బాగా చదువుకొని జీవితంలో మీరు పెట్టుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ చేయించండి. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సోర్స్ మొదలు నుండి టైల్ ఎండ్ వరకు క్లోరినేషన్ పరీక్షలు తప్పకుండా చేయాలి.. కలెక్టర్ సచివాలయాన్ని తనిఖీ చేస్తూ సచివాలయం లో ఉన్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు అని ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి ని ఆరా తీశారు. నీటి సమస్య ఏమైనా ఉందా? అని అడిగారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సోర్స్ మొదలు నుండి టైల్ ఎండ్ వరకు క్లోరినేషన్ పరీక్షలు తప్పకుండా చేయాలన్నారు.. వాటర్ సోర్స్ వద్ద బ్లీచింగ్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ ఆపరేషన్ చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.. రోడ్లు వేసే సమయంలోనే డ్రెయిన్లు కూడా వేసే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.. త్రాగునీటి పైప్ లైన్ చెక్ చేసి, ఒకవేళ ఏమైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ఏఈ ని ఆదేశించారు..ఇంటింటినుండి చెత్త సేకరణ పనులు ఖచ్చితంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ సెక్రటరీ నీఆదేశించారు... ప్రతిఇంటిలోచెత్తను తడి, పొడి చెత్తలుగా విభజించి పెట్టుకునే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సర్పంచ్ కి సూచించారు.. ఈ క్రాప్ బుకింగ్ ఎంత వరకు చేశారని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు.. కార్యక్రమంలో మండల స్పెషల్అధికారిఐసిడిఎస్ పిడి విజయ, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డిపిఓ భాస్కర్, తహసిల్దార్ ప్రకాష్, ఎమ్ఈఓ సునంద, మైఖేల్, హెడ్ మాస్టర్ శేఖర్, సర్పంచ్ వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నబీ సాయబ్, జడ్పీటీసీ సుభాషిని, తదితరులు పాల్గొన్నారు

# 6 వేల మొక్కలతో 'గ్రీన్ సిటీ' నిర్మాణానికి పునాది

**మొక్కల సంరక్షణలో ప్రజల సహకారం కీలకం**
**ప్రతి ఇంటా, ప్రతి వీధిలో పచ్చదనం సంకల్పం**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**





కర్నూలు, సెప్టెంబర్ 20 (శ్రీచక్ర): కర్నూలు నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఒకే రోజు 6 వేల మొక్కలతో బలమైన పునాది వేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. నాటిన మొక్కలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని ఆయన అన్నారు. ప్రజలందరూ మొక్కలను బాధ్యతగా సంరక్షించేందుకు సంకల్పిస్తే, భవిష్యత్తులో కర్నూలు ఆకుపచ్చటి నగరంగా అవతరిస్తుందని కమిషనర్ విశ్వనాథ్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం హరితాంధ్ర అంశంపై పెద్దపాడు రహదారిలో కమిషనర్, అధికారులు కలిసి మొక్కలు నాటారు. అలాగే "స్వచ్ఛత హి సేవ 2025" కార్యక్రమంలో భాగంగా డివైడర్లపై మొక్కలు నాటారు. అదేవిధంగా కమిషనర్ నగరపాలక కార్యాలయంలో, సంకల్ బాగ్ వద్ద ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని, గత మూడు మాసాలుగా 12 వేల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. శనివారం 6 వేల మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి, వాటిని నాటి సంరక్షించేలా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ ఏడాది 30 వేల మొక్కలు నాటాలని సంకల్పించామని, ఇప్పటికి 18 వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. నవంబర్ నాటికి మరో 12 వేల మొక్కలు నాటుతామన్నారు. ఎన్‌క్యాప్ నిధులతో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, గ్రీన్ సిటీ నిర్మాణానికి ప్రజలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువత, విద్యార్థులు ముందడుగు వేయాలని కమిషనర్ కోరారు.×ప్రతి ఇంటా, ప్రతి వీధిలో పచ్చదనం సంకల్పంనగరంలోని ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాలు ఆడంబరంగా జరిగాయి. స్థానిక కార్పొరేటర్ల చేతుల మీదుగా మొక్కల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ప్రతి ఇంట్లో, ప్రతి వీధిలో పచ్చదనం సంకల్పం వెల్లువెత్తింది. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, హార్టికల్చర్ ఏడీ విజయలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ గిరిరాజ్, కృష్ణలత, ఏఈ జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# గోసంరక్షణతో సకల సంపదలు

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే - తొగడ్చేడులో అత్యంత భక్తి శ్రద్ధలతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





పాణ్యం, సెప్టెంబర్ 20 (శ్రీచక్ర): గో సంరక్షణతో సకల సంపదలు సమకూరుతాయని, భారతీయ సంస్కృతిలో గోవుకు అత్యంత ఉన్నతమైన స్థానం కల్పించబడినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం తొగడ్చేడు గ్రామంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ప్రముఖ సంస్కృత పండితులు, వ్యాఖ్యాత, ధర్మ ప్రచారకులు డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తొగడ్చేడు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా వారు భాగవతంపై ప్రవచించారు. భాగవతంలోని అనేక ఘట్టాలను భక్తులకు కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, భజన గురువు వై. పి. బాలనాగిరెడ్డి, యారాశి రవీంద్రారెడ్డి, కాశిరెడ్డి రామాంజనేయ రెడ్డి, అర్చకులు అనంతరామయ్య, బాలసుబ్బారెడ్డి భజన బృందం, సి. తులసమ్మ, సి. విజయమ్మ, మంగలి లక్ష్మీదేవి, కె విజయమ్మ, ఇ. దేవమ్మతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మొక్కలను పెంచండి.. ఆరోగ్యాన్ని కాపాడండి: తహశీల్దార్ రమాదేవి







మంత్రాలయం , సెప్టెంబర్ 20,(శ్రీచక్ర) : మొక్కలను పెంచి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని మంత్రాలయం తాసిల్దార్ రమాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని రాఘవేంద్ర కూడలిలో ఎంపిడిఓ నూర్జహాన్ ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతో ఆరోగ్యం బాగుంటుందన్నారు. స్వచ్ఛ మన జీవితంలో భాగం కావాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ నిషేధించాలన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు , పాఠశాల విద్యార్థుల , వివిధ శాఖల అధికారులుతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉపేంద్ర రెడ్డి, వ్యవసాయ అధికారి జీరా గణేష్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి వెంకటరమణ, ఎంఈఓలు ఖాజామొహీనీద్దిన్ , రాగన్న ఉపాధ్యాయులు రవీంద్ర , ఆశావర్కర్లు , సచివాలయం సిబ్బంది , గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..



కాకినాడ సెప్టెంబర్ 20 స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, వికాస పీడీ కె.లచ్చారావు ఇతర సిబ్బందితో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని పరిశరాలును శుభ్రం చేశారు. గ్రీన్ ఏపీ కార్యక్రమం కింద మొక్కను నాటి, అందరిచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు.గౌరవ జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు కాకినాడ జిల్లా అంతటా స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలి ఆయన తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో భీమవరం జిల్లా పరిషత్ హై స్కూల్ కు ఆట వస్తువులు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20 )జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , వత్సవాయి మండలం భీమవరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో వాలీబాల్స్, వాలీబాల్ నెట్స్, క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులు, టెన్నికాయిడ్ రాకెట్లు, నెట్స్, షటిల్ బ్యాట్స్, షటిల్ నెట్స్, స్కిప్పింగ్ రోప్స్ వంటి ఆట వస్తువులను అందజేశారు.బిఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూవిద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధి కోసం క్రీడలు ఎంతో ఉపయోగకరమైనవి. చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి. ఆటల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, ఓర్పు, ధైర్యం వంటి విలువలు మనలో పెరుగుతాయి. ఇవన్నీ మీ భవిష్యత్తు విజయానికి పునాది అవుతాయి.మీరు ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక ఆదర్శాన్ని ఎంచుకోవాలి. ఎవరికైనా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రేరణ కావచ్చు, మరొకరికి పి.వి. సింధు లేదా సచిన్ టెండూల్కర్ క్రీడలలో ఆదర్శం కావచ్చు, ఇంకొందరికి మీ గురువులు ఆదర్శం కావచ్చు. ఎవరినైనా వారి మార్గంలో కృషి చేస్తే తప్పకుండా మీరు మీ లక్ష్యాలను సాధిస్తారు.ప్రభుత్వం మీ కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. వాటిని సద్వినియోగం చేసుకొని మీ తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం తెచ్చి, మన సమాజాన్ని, మన రాష్ట్రాన్ని గర్వపడేలా చేయండి. మీలో ప్రతిభ కనబరిస్తే రాబోయే రోజుల్లో ఈ స్కూల్ నుండి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, నాయకులు పుట్టుకొస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, ఎం ఈ ఓ నాగరాజు,మండల సమైక్య అధ్యక్షురాలు సాగర్ల కృష్ణవేణి, షేక్ ఇదైతుల్లా, షేక్ జానీ, షేక్ మజీద్, వంగూరి కోటేశ్వరరావు, వసంత శ్రీనివాసరావు, గడ్డిపర్తి రాంబాబు, కాశీం అలీ, ధర్మయ్య, వేమవరపు రాజు, షేక్ బాజీ, కారుపాటి ఏసుబాబు, మరియు స్కూల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




## గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి నందు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర






కాకినాడ సెప్టెంబర్ 21 )కాకినాడ ఆంధ్రప్రదేశ్ను హరితస్వస్థనారి స్వసక్త పరివార్ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి నందు తల్లి బిడ్డల ఆరోగ్యము సంరక్షించే దిశగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది దీనిలో భాగంగా క్యాన్సర్ నివారణ రక్తహీనత మహిళలలో రక్తహీనత గుర్తింపు మరియు నివారణ క్షయ వ్యాధి నివారణ, యుక్త వయసు వారిలో మరియు చిన్నపిల్లలలో స్థూలకాయలను నివారించుటకు తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు ఆహారపు అలవాట్లు గురించి సలహాలు, మానసిక ఇబ్బందులు చిన్న పిల్లల ఆరోగ్యం పరిరక్షణ మొదలగు ఇబ్బందులను గుర్తించి వారికి మందులు ఇవ్వడం జరిగినది.రక్తదాన శిబిరము నిర్వర్షించి రక్తం యొక్క ప్రాముఖ్యత మరియు రక్త దానం యొక్క ఆవశ్యకత గురించి తెలుపుతూ ర్యాలీని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాలలో డిప్యూటీ కలెక్టర్ మరియు అడ్మినిస్ట్రేటర్ ఎన్ . శ్రీధర్ గారు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసన్,డా. సుజాత, డా.రాజేశ్వరి,డా. వరప్రసాద్,డా. యమున, డా. లావణ్య, డా. వినీలా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1 కల్పన మౌళి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు మంచి భవిష్యత్తు కల్పించాలన్నదే నా ఆశయం శ్యామ్

కాకినాడ సెప్టెంబర్ 20 నేటి విద్యా విధానాన్ని సకాలంలో వినియోగించుకోవడం ద్వారా అద్భుతాలను సృష్టించడానికి విద్యార్థులకు ఎంతో వీలు ఉంటుందని శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత జి శ్యామ్ అన్నారు రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం శుక్రవారం సాయంత్రం క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది సమావేశంలో శ్యామ్ ను సమావేశానికి ధర్మారెడ్డి పరిచయం చేశారు విద్యా పోకడలు పరిణామాలు అంశంపై శ్యామ్ ప్రసంగించారు శ్యామును రోటరీ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు అసిస్టెంట్ గవర్నర్ అప్ప సాని కృష్ణకుమారి నేతృత్వంలో బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ ముత్తా నవీన్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అంద చేశారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను పేద విద్యార్థులకు మంచి జరగాలంటే తన జీవితాశయం అని శ్యామ్ అన్నారు ఎంతో అప్పులు చేసుకుని చదువుకోవడానికి వచ్చిన పేదవారి భవిష్యత్తు ప్రభుత్వ కొలువుల్లో ఉండాలని అందుకు అవసరమైన శిక్షణ తరగతులను నిరంతరం నిర్వహిస్తూ ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నాను అని శ్యామ చెప్పారు రోటరీ వంటి అంతర్జాతీయ సేవా సంస్థల ప్రతినిధులను ఈ సందర్భంగా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉ ందని సేవా కార్యక్రమాలు నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని శ్యామ్ ప్రకటించినప్పుడు కరతల ధ్వనులతో రొటేరియన్లు హర్షాన్ని వ్యక్తం చేశారు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే ప్రస్తుత విద్యా విధానంలో అందుబాటులో ఉన్న అన్ని విషయాలను గ్రహించడమే కాక వాటిని సద్వినియం చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు విద్యార్థుల్లో పోటీతత్వం పెంచడం ద్వారా వ్యక్తిగతంగా వారి జీవితాలతో పాటు సమాజానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని శ్యామ్ చెప్పారు శ్యామ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను పొందడమే కాక కుటుంబాలకు మంచి పేరు తీసుకొస్తున్నారని శ్యామ్ అన్నారు. తమ సంస్థ స్థాపించి సిల్వర్ జూబ్లీ చేసుకున్న సందర్భంగా ఇటీవల విడుదలైన ఫలితాలలో అద్భుత విజయాలను నమోదు చేసి తెలుగు రాష్ట్రాలలో సంస్థకు మంచి గుర్తింపు పేరు తీసుకువచ్చారని దానితోపాటు విద్యార్థులకు తమ తమ జీవితాలలో అనుకున్న లక్ష్యాలను సాధించామన్న ఆత్మ తృప్తి పొందారని శ్యామ్ చెప్పారు విద్యార్థి దశలో కష్టించడం ద్వారా భవిష్యత్తులో మంచి ఫలితాలను అందుకోగలరని విశ్లేషించారు పోటీ పరీక్షలలో పాల్గొంటు న్న విద్యార్థులకు అవసరమైన పరిజ్ఞానాన్ని అందివ్వడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడమే కాక విద్యార్థుల పట్ల ప్రత్యేకతలు తీసుకున్నామని దానివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లలో సుమారు 67 33 మంది కి ఉద్యోగాలు వచ్చాయని శ్యామ్ చెప్పారు యువత దశలో ఉన్న విద్యార్థులు వారి ఆలోచన విధానం విద్య పైన మరియు శిక్షణ పైన ఉండాలన్నదే తమ అభిప్రాయమని అందుకోసం రోజుకి 8 గంటల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు విలువలతో కూడిన విద్యను అందించాలని ఆయన చెప్పారు నేడు విద్యార్థులలో నైతిక విలువలు పూర్తిగా కనుమరుగవుతుందని ఆందోళన చేశారు తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విజయం నేర్పించాలన్న భావన ఉండాలని సూచించారు విద్యార్థుల్లో మంచి మార్పు వచ్చినప్పుడు సమాజానికి కూడా ఎంతో మేలు చేకూర్తుంది అన్న అభిప్రాయాన్ని శ్యామ్ వ్యక్తం చేశారు బ్లడ్ బ్యాంకులో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి శ్యామ్ ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు ఏటా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తూ సమాజానికి ఎంతో సహాయం చేస్తున్నారని చెప్పారు కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన కోశాధికారి ఉదయ చక్రవర్తి తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు




## వైసిపి వైఫల్యాల వల్ల అభివృద్ధి ఆలస్యం : పెమ్మసాని



గుంటూరు సెప్టెంబర్ 20 సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం ఎస్సీ ఎస్సీ హాస్టల్ ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీర బాలాంజనేయ స్వామి, స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి కమిషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు.కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ,గుంటూరు ప్రాంతంలో గత ప్రభుత్వాలు కొనసాగించని అభివృద్ధి పనులు,ఇన్కంప్లీట్ భవనాలు, పునరుద్ధరణ అవసరమున్న ప్రాంతాలపై కొత్త ప్రభుత్వం పూర్తి ప్రణాళికతో ముందుకు వస్తోంది.హాస్టల్ ఛ విద్యా సంస్థలు: 3000?4000 మంది విద్యార్థులు చదువుకునే ఉమెన్స్ కాలేజీకి రెండున్నర కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా కట్టడం.హాస్పిటల్స్ ఛ వైద్య సౌకర్యాలు: 30 కోట్ల రూపాయలతో రేడియో థెరపీ ఎక్విప్మెంట్ త్వరలో గుంటూరు హాస్పిటల్కు అందుబాటులోకి తీసుకొస్తున్నాము డాక్టర్లు, లిఫ్టులు, సిటీ స్కాన్లు, వెంటిలేటర్లు, ఫుడ్ సౌకర్యాలు సమయానికి అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్నాము.లైబ్రరీ ఛ విద్యా వనరులు: 10?12 కోట్ల రూపాయలతో గుంటూరు జిల్లాలో అత్యాధునిక లైబ్రరీ త్వరలో ప్రారంభం, పేద విద్యార్థుల కోసం ప్రత్యేక వనరులు ఏర్పాటు చేయబోతున్నాము.ఇన్ఫ్రాస్ట్రక్చర్: మూడు వంతెనల బ్రిడ్జ్ నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించడం, 90 ఇళ్ళను రీప్లాన్ చేయడం.పంచసూత్రాలు:1.రోడ్లు, బ్రిడ్జీలు పూర్తి చేయడం 2.డ్రైనేజ్ వ్యవస్థ మెరుగ్గా చేయడం 3.గ్రీనరీ,ప్లాంటేషన్లు 4.శానిటేషన్ ఇంప్రూవ్ చేయడం 5.మంచి నీళ్లు, వాటర్ ట్యాంకర్లు సరిచేయడం. ముఖ్యమంత్రి,జననేత పవన్ కళ్యాణ్ తో సహకారం, కృషి ద్వారా ఈ అన్ని కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.సంక్షేమం అంటే కేవలం సహాయం చేయడమే కాదు పేదవాళ్లకు ఆర్థిక స్వాతంత్ర్యం, చదువుకునే అవకాశాలు, ఆరోగ్య సౌకర్యాలు అందించడమే నిజమైన అభివృద్ధి అని పెమ్మసాని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే, డోలా బాల వీరాంజనేయ స్వామి (ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ శాఖ మంత్రి) మరియు కార్పొరేట్ ఎన్ హెచ్ ఎ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం, ఇతర అధికారులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతనంగా పట్టణ యస్ఐ 2 గా భాద్యత చేపట్టిన భూక్యా శంకర్ నాయక్ ని అభినందించిన సిపిఐ పార్టీ బృందం

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20 జగ్గయ్యపేట పట్టణానికి యస్.ఐ 2 గా భూక్య శంకర్ నాయక్ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా జగ్గయ్యపేట సిపిఐ పార్టీ బృందం ఆయనని కలసి అభినందనలు తెలియజేశారు.ఆయనకి శాలువతో సన్మానించి,మెమొంటో తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి పి ఐ రాష్ట్ర సమితి సభ్యులు,ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు,ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు,మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు,మండల సహాయ కార్యదర్శి షేక్ కరీం,మండల నాయకులు వేమవరపు ఫ్రాన్సిస్ లు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయునికి అంత్యక్రియలు- పలువురికి ఆదర్శంగా నిలిచిన సిఐ సాంబశివరావు




బొల్లాపల్లి సెప్టెంబర్ 20 అనుకోకుండా పరిచయమైన ఉపాధ్యాయునికి అన్ని తానే వ్యవహరించి అంతిమ వీడ్కోలు సైతం దగ్గరుండి నిర్వహించి సిఐ సాంబశివరావు తన గొప్ప మనసును చాటుకున్నారు.. మనుషుల్లో మానవత్వం ఇంకా మిగిలే ఉంది అని నిరూపించిన సంఘటన ఇది.. సిఐ సాంబశివరావు వినుకొండ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న సమయంలో ఆయనకు బాబ్జి అనే వ్యక్తి పరిచయం అయ్యాడు అతనికి వెనుక ముందు ఎవరు లేకపోవడంతో చదువుకున్న వ్యక్తి కావడంతో పట్టణంలోని గీతాంజలి పాఠశాల యజమాని ఎండ్లూరి లక్ష్మణ్ కిశోర్ తో మాట్లాడి వారి పాఠశాల యందు ఇంగ్లీష్ ఉ పాధ్యాయుని గా ఉద్యోగం ఇప్పించారు. అప్పటినుండే సిఐ అతనికి చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారు... అనుకోని విధంగా ఒంగోలు ప్రభుత్వాసుపత్రి నందు బాబ్జి అకాల మరణం చెందారు.. వారి బంధువులు గాని కుటుంబ సభ్యులు గానీ ఎవరు కూడా అందుబాటులోకి రాకపోవడంతో విషయం తెలుసుకున్న సీఐ సాంబశివరావు తన సిబ్బందితో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాబ్జి అంత్యక్రియలు జరిపించి తన గొప్ప మనసును మరోసారి చాటుకున్నారు. బంధాలకు బంధుత్వాలకు విలువ లేకుండా డబ్బు కోసమే పరుగెడుతూ సాటి మనిషికి సాయం చేయాలని ఆలోచన కూడా ఏ కోసాన లేని వారికి సీఐ సాంబశివరావు చేసినటువంటి ఈ మంచి పని చెంపపెట్టు లాంటిది... సాంబశివరావు వినుకొండలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన సమయంలో ఆపద అంటూ తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆయన ఆదుకున్నారు.ఇటువంటి మంచి వ్యక్తులు కలకాలం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేసేలా మనోధైర్యాన్ని, స్థైర్యాన్ని కలిగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బాపట్ల జిల్లా: కలెక్టర్ మరియు ఎస్పీ పరస్పర సమావేశం



బాపట్ల, సెప్టెంబర్ 20, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ నూతనంగా బాపట్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి. ఉమామహేశ్వర్ శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు .కలిసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం, జిల్లాలోని సామాజిక, సురక్షా, అభివృద్ధి కార్యక్రమాల పరిస్థితులపై విస్తృత చర్చ జరగింది.ఈ సమావేశం ద్వారా స్థానిక పాలన, ప్రజల సేవలలో సమన్వయం మరింత బలోపేతమవుతుందని అధికారుల వద్ద విశ్వాసం వ్యక్తం చేశారు.

## గుంటూరులో నేలకొరిగిన వందేళ్ల నాటి భారీ వృక్షం



గుంటూరు సెప్టెంబర్ 20 గుంటూరు జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న వందేళ్ల భారీ వృక్షం శుక్రవారం అర్ధరాత్రి కూలిపోయింది. ఈ ఘటనలో పక్కనే ఉన్న మరో చెట్టు, నాలుగు విద్యుత్ స్తంభాలు కూడా విరిగిపడ్డాయి. చెట్టు విద్యుత్ తీగలపై పడటంతో స్తంభాలు మధ్యకు విరిగిపోయి రోడ్డుపై పడ్డాయి. అర్ధరాత్రి కావడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# జగన్ చుట్టూ చక్రబంధం



విజయవాడ, సెప్టెంబర్ 20,వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ చుట్టూ చక్రబంధం బిగుసుకుంటుందా? అంటే అవుననే అంటున్నారు. అనేక విషయాలు జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పేట్లు లేదని సంకేతాలు కనిపిస్తున్నాయి. జగన్ పై కేంద్ర ప్రభుత్వం వైఖరి మారినట్లు కనపడుతుందంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కొంత కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు వేగంగా అడుగులు వేయడం చూస్తుంటే జగన్ కు కష్టాలు చుట్టుముడుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఘటనలు ఇందుకు కారణమని వైసీపీలోని చాలా మంది నేతలు భావిస్తున్నారు. జగన్ చుట్టూ చక్రబంధం వేస్తున్నట్లే కనిపిస్తుంని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు చేసిన వ్యాఖ్యలను బట్టి అర్ధమవుతుంది. చంద్రబాబు నాయుడు పక్కా పొలిటికల్ లీడర్. తాను జగన్ పై ఏదో కేసులు పెట్టి జైలుకు పంపితే అది సానుభూతిగా మారి జగన్ కు వరంగా మారుతుంది. రాజకీయంగా నష్టం జరిగేది టీడీపీకే. అందుకే ఈసారి ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపైన పెట్టినట్లు కనిపిస్తుంది. దానివల్ల సానుభూతి గ్రాఫ్ చాలా వరకూ తగ్గించే వీలుందన్నది చంద్రబాబు అంచనా. గతంలో తనను 52 రోజుల పాటు జైలులో వేయడంతోనే ఈసారి టీడీపీకి అంత గా ప్రజలు పట్టం కట్టారు. అదే పద్ధతిలో తాను వెళితే.. అదే సానుభూతి జగన్ కు చేరుతుందని అంచనా వేసిన పెద్దాయన ఇప్పటి వరకూ ఎలాంటి కేసుల విషయంలో దూకుడు ప్రదర్శించలేదు. తన పార్టీ నేతలు, కార్యకర్తలు ఈవిషయంలో అసంతృప్తిగా ఉన్నప్పటికీ చంద్రబాబు దూరాలోచనతో దానిని పట్టించుకోనట్లు వదిలేస్తున్నారు. ఇక తాజాగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తిరిగి దర్యాప్తు చేయడానికి తాము సిద్ధమని సీబీఐ సుప్రీంకోర్టుకు చెప్పడాన్ని కూడా కొందరు ఉదహరిస్తున్నారు. 2019లో వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగితే అందులో ఎవరి ప్రమేయం ఉందన్నది ఇంత వరకూ తేలలేదు. సీబీఐ ఒక దశలో తాము దర్యాప్తు పూర్తి చేశామని చెప్పేసింది. కానీ చివరకు సీబీఐ తాము విచారణ చేపట్టడానికి సిద్ధమని చెప్పడం బట్టి చూస్తుంటే జగన్ కు కొన్ని చిక్కులు తప్పేలా లేవని అంటున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారుల సోదాలు నిర్వహించడాన్ని బట్టి చూస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలే జగన్ చుట్టు ఉచ్చు బిగుస్తున్నట్లు తెలిసింది. ఇన్నాళ్లూ హస్తినతో మంచి సంబంధ బాంధవ్యాలు మెయిన్ టెయిన్ చేసిన జగన్ కు ఈసారి మాత్రం ఆసరా దొరికే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరి ఈ చక్రబంధం నుంచి జగన్ ఎలా తప్పించుకుంటారో చూడాలి.

# బ్లాక్ ను వైట్ గా మనీ

## లిక్కర్ కేసులో విస్తుపోయే నిజాలు

విజయవాడ, సెప్టెంబర్ 20, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. స్కామ్‌లో బ్లాక్ మనీని వైట్‌గా మార్చడం, విదేశాలకు తరలించారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి వివిధ సూట్‌కేసు కంపనీల్లో పెట్టుబడులు పెట్టారనే అనుమానాలు ఉన్నాయి. వాటిని నిగ్గుతేల్చే పనిలో పడింది ఈడీ. అందుకే ఈ ఉదయం నుంచి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ స్కామ్‌లో ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీలాండరింగ్ మధ్యవర్తులపై ఫోకస్ పెట్టింది. అందుకే గురువారం ఉదయం నుంచి హైదరాబాద్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటకతో సహా దేశవ్యాప్తంగా ఉన్న అనుమానితుల ఇళ్లు ఆఫీసులపై సోదాలు నిర్వహించింది. ఇరవైకి పైగా ప్రాంతాల్లో ఏక కాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 8 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ముందు ఈ స్కామ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆ సిట్ చేసిన దర్యాప్తు, నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ జోక్యం చేసుకుంది. ఇందులో మనీలాండరింగ్ ఆరోపణలు ఉండి, భారీగా నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తం చేయడంలో కేస్‌ను టేకప్ చేసింది. బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు హవాలా ప్రక్రియ ద్వారా దాదాపు ?3,500 కోట్లు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఇందులో కీలక పాత్ర ఉన్న వారిపై ఈడీ దృష్టి పెట్టింది. వారే లక్ష్యంగా సోదాలు చేస్తోంది. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న డిస్టిలరీల నుంచి కూడా ఇప్పటికే వాంగ్మూలాలు తీసుకుంది. జైలులో ఉన్న ప్రధాన నిందితుడు రాజ్ కాసిరెడ్డి వాంగ్మూలం కూడా రికార్డు చేసింది. వాటి ఆధారంగానే ప్రస్తుతం ఈ సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. 2019-2024 మధ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి సరఫరా ఆర్డర్‌లను పొందడానికి 16 మద్యం కంపెనీలు 1,677 కోట్ల రూపాయల లంచం ఇచ్చాయని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ కేసు నమోదు చేసింది. దీనికి బదులుగా ఆయా కంపెనీలు 10,835 కోట్ల విలువైన కాంట్రాక్టులు పొందినట్లు పేర్కొంది. జగన్ ప్రభుత్వ హయాంలో ంఖూఃఅఒ 23 వేల కోట్ల రూపాయల విలువైన సరఫరా ఆర్డర్‌లను జారీ చేసిందని, వాటిలో 90% కంటే ఎక్కువ 111 రిజిస్టర్డ్ మద్యం కంపెనీలలో కేవలం 40 కంపెనీలకు మాత్రమే వెళ్ళాయని ాెమి తెలిపింది. 3,500 కోట్లకుపైగా లంచాలు బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు, హవాలా ఆపరేటర్ల ద్వారా మళ్లించినట్టు అనుమానిస్తోంది. సిట్ దర్యాపులో వెలుగు చూసిన అంశాల ఆధారంగానే ఇఆ మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ప్రయోగించింది. నిందితులకు, ఆయా సంస్థలు సమన్లు ??జారీ చేసింది. ఇప్పుడు సోదాలు చేస్తోంది.

# భర్తను హత్య చేసిన భార్య

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో దారుణం జరిగింది. భర్తను భార్య దారుణంగా హత్య చేసిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. రామారావుకాలనీలో ఉండే రామన్న (40) తాగి గొడవ చేస్తున్నాడని భార్య రవణమ్మ, ఆమె తమ్ముడు ఈశ్వర్ రోకలిబండతో కొట్టి చంపారు. రమణమ్మ, ఈశ్వర్పై అనుమానంతో విచారించగా విషయం బయటపడింది. బి.కొత్తకోట వద్ద హంద్రీనీవా కాలువలో పాతిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేశారు.

# విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలు

కాకినాడ, సెప్టెంబర్ 20, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలొస్తున్నాయి.. అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌పార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న సమయంలోనే మరికొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు మిస్ అవ్వడం సంచలనంగా మారింది. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అనగానే ఇటీవల కాలంలో ఆక్వాసాగు విపరీతంగా పెరిగింది.. ముఖ్యంగా తీరగ్రామాల్లో అయితే ఈ సాగు వైపు అనేక మంది రైతులు మళ్లుతున్నారు.. ఆక్వాసాగుకు ఖచ్చితంగా ఏరియేటర్లు అవసరం కాగా వాటిని తిప్పేందుకు, ఇతర నీటి అవసరాలకు విద్యుత్తు వినియోగం తప్పని సరి అయ్యింది.. దీంతో విద్యుత్తు శాఖ అధికారులకు ఈ పరిస్థితి వరంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఆక్వా చెరువుల నిర్వహణకు ప్రభుత్వం రాయితీపై విద్యుత్తును అందిస్తుండగా అనధికార ఆక్వాసాగుకు నిభందనలు అడ్డంకిగా మారడంతో దొడ్డిదారిన కనెక్షన్లు పొంది ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈక్రమంలోనే ఆవాస ప్రాంతాల వద్దనున్న ట్రాన్సఫార్మర్లను సైతం మాయం చేసి గుట్టుచప్పుడు కాకుండా ఆక్వా చెరువుల వద్ద లక్షల రూపాయలు తీసుకుని అడ్డగోలుగా ఏర్పాటు చేస్తున్నారని ట్రాన్స్‌ఫార్మర్లు మాయం అయిన కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలొచ్చి మాయం అవుతున్నాయని ఎవ్వరిని కదిపినా ఎటకారంగా మాట్లాడుతున్నారు..మరి ఏమయ్యుంటాయి..? అని ప్రశ్నిస్తే కంచే చేను మేస్తోందేమో అని సమాధానం చెబుతున్నారు.. ఇలా విద్యుత్తు శాఖల్ మాత్రం అవినీతి అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌పార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న క్రమంలోనే అమలాపురం పట్టణానికి ఆనుకుని ఉన్న అబ్బిరెడ్డి కాలనీలో ట్రాన్స్‌కో సబ్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సుమారు 6 నెలలు పాటు ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వగా ఇటీవలే స్థానికంగా ఉన్న జనసేన వార్డు మెంబర్ చందాల సతీష్ కు అనుమానం రావడంతో స్థానిక లైన్‌మేన్ పి.శ్రీనివాసరావును ఆరా తీయగా నీళ్లు నమిలాడని, ఆతరువాత తేరుకుని ఏఈ సుగుణ తీసి వేరే చోట వేయమంటే వేశామని చెప్పుకొచ్చాడని ఆయన తెలిపాడు. ఇదే తరహాలో పలు చోట్ల గుట్టు చప్పుడు కాకుండా తీసివేసి వేరేచోటుకు తరలించినట్లు ట్రాన్స్ కో సిబ్బందిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..ఇటీవల కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల కొరత తీవ్రంగా ఉండడంతో ఆవాస ప్రాంతాలనుంచి ఆక్వాచెరువుల వద్దకు గుట్టుచప్పుడు కాకుండా మార్చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటిని ఆక్వా అవసరాలకు తాత్కాలికంగా తరలించుకుపోతున్నారని, ఈ చర్యల వల్ల విద్యుత్తుశాఖ అధికారులకు, సిబ్బందికి లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో భవన సముదాయంలో ఏకంగా ఏడు 5 స్టార్ రేటింగ్ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టు చప్పుడు కాకుండా తరలించుకుపోయి వాటి స్థానంలో కాలం చెల్లిన ట్రాన్స్‌ఫార్మర్లను పెట్టారని, దీనిపై అధికారుల విచారణ ఇప్పటికీ నిగ్గు తేలడం లేదు.సరిగ్గా అబ్బిరెడ్డివారి కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కూడా పక్కాగా ఆక్వా చెరువుల వద్దకే తరలించుకుపోయారని, ఈ విషయం బట్టబయలవ్వడం వల్లనే కొత్త కథలకు తెరలేపుతున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అయితే విద్యుత్తుశాఖ అధికారులు మాత్రం వేరే చోట లో వోల్టేజీ సమస్యలున్న చోట ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేశామని చెప్పుకొస్తుండగా అవి ఎక్కడ ఏర్పాటు చేశారో తెలపాలని అడుగుతుంటే మాత్రం నీళ్లు నములుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. త్వరగా విచారణ చేసి ట్రాన్స్‌ఫార్లర్లు తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆంధ్ర వర్సెస్ కర్ణాటక...

## కంపెనీల వార్...

విజయవాడ, సెప్టెంబర్ 20,ఏపీకి పెట్టుబడులు తెచ్చే పనిలో ఉన్నారు మంత్రి నారా లోకేష్. రెండు రోజుల కిందట ఆయన లండన్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని ఓ కంపెనీ సీఈఓ రోడ్ల సమస్యపై చేసిన ట్వీట్ పెద్ద చర్చకు దారితీసింది. ఆ సీఈవో ట్వీట్ పై స్పందించారు మంత్రి నారా లోకేష్. విశాఖకు రమ్మని ఆహ్వానించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్. బ్లాక్మెయిల్ అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు లోకేష్ సైతం కౌంటర్ ఇచ్చారు. తాము ప్రజల సమస్యలను పట్టించుకుంటామంటూ ఘాటుగానే రియాక్ట్ అయ్యారు నారా లోకేష్. ప్రస్తుతం ఇదో వైరల్ అంశంగా మారింది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా.. ఏపీలో కూటమి అధికారంలో ఉంది. పరస్పర రాజకీయ విరుద్ధ ప్రభుత్వాలు అయినా మంచి వాతావరణం నడుస్తూ వచ్చింది. అటువంటిది కర్ణాటక డిప్యూటీ సీఎం వర్సెస్ ఏపీ మంత్రి అన్నట్టు వ్యవహారం మారింది.బెంగళూరులోనిబ్లాక్ బక్ అనే కంపెనీ సీఈవోగా రాజేష్ యా బాజీ ఉన్నారు. ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు దొమ్మారం రేపుతోంది. ఆయన ఇచ్చిన ట్వీట్ పై స్పందించారు మంత్రి నారా లోకేష్. సదరు కంపెనీని విశాఖకు ఆహ్వానించారు. బెంగళూరులో వర్షాలు, రోడ్ల వ్యవహారంపై జాతీయస్థాయిలో చర్చ సాగుతోంది. రాజేష్ యాబాజీ తన ట్వీట్లో ' గతంలో ఇంటి నుంచి ఆఫీస్కు వెళ్లి రావడం సులభంగా ఉండేది. ఇప్పుడు కఠినంగా ఉంది. మా కంపెనీ ఉద్యోగులు ఆఫీస్ కు రావాలంటే గంటన్నర సమయం పడుతోంది. రోడ్లన్నీ గుంతలు, దుమ్ముతో నిండి ఉన్నాయి. గత ఐదేళ్లుగా ఎలాంటి మార్పు లేదు. మేము ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలని అనుకుంటున్నాం' అంటూ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ పై మంత్రి నారా లోకేష్ స్పందించారు.' హాయ్ రాజేష్.. నేను మీ కంపెనీని విశాఖకు మార్చుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాను. దేశంలోనే విశాఖ పరిశుభ్రమైన నగరాల్లో ఒకటి. అక్కడ మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయి. మహిళలకు సైతం సురక్షిత నగరంగా గుర్తింపు ఉంది. నాకు డిఎం పంపండి' అంటూ ట్వీట్ చేశారు. ఇప్పుడు అదే తెలుగు రాష్ట్రాల మధ్య వివాదంగా మారింది.అయితే తాజాగా దీనిపై స్పందించారు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. ఘాటు వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ప్రభుత్వం ఇటువంటి బెదిరింపులకు, బ్లాక్ మెయిల్స్ కు పట్టించుకోదంటూ కామెంట్ చేశారు. బెంగళూరులో ప్రపంచ స్థాయి సంస్థలు ఉన్నాయని.. ఇప్పటికే తమ ప్రభుత్వం 1100 కోట్ల రూపాయలతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బెంగళూరులో గుంతలు పూడ్చడానికి, రోడ్ల మరమ్మత్తులు పూర్తిచేసేందుకు నవంబర్ వరకు డెడ్ లైన్ విధించిన విషయాన్ని ప్రస్తావించారు. అయితే డీకే శివకుమార్ కామెంట్స్ చేసిన తర్వాత మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్ చేశారు.' మిగిలిన రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్కు ఉన్న తేడా అదే.. మా ప్రజల నిజమైన సమస్యలను బ్లాక్ మెయిల్ గా కొట్టిపారేయలేం.. వాటిని మర్యాదపూర్వకంగా శ్రద్ధ చూపించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం' అన్నారు నారా లోకేష్. బ్లాక్ మెయిల్ అనే పదాన్ని హైలెట్ చేశారు. దీంతో ఇది డీకే శివకుమార్కు కౌంటర్ అని ఎక్కువమంది భావిస్తున్నారు. మొత్తానికైతే రెండు రాష్ట్రాల మధ్య ఇప్పుడు ఈ సరికొత్త వార్ నడుస్తోంది.

# నేడు అంతర్జాతీయ శాంతి దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రతి యేటాది సెప్టెంబరు 21వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవంగా జరుపుతుంటారు. ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానం మేరకు 1982 సెప్టెంబరు 21వ తేదీ నుంచి ఈ శాంతి దినోత్సవాన్ని జరుపుతూ వస్తున్నారు. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి అల్లర్లు, ఘర్షణలు లేకుండా శాంతియుత జీవనానికే ప్రజానీకం మొగ్గుచూపుతోంది. శాంతి దినోత్సవం రోజున కపోతాలు (తెల్లని పావురాలు) ఎగురవేసి శాంతిపట్ల తమకున్న విశ్వాసాన్ని తెలియజేస్తుంటారు అనేక దేశాధినేతలు. వ్యక్తులు, సంస్థలు, దేశాలు ప్రపంచ శాంతికోసం తమ వంతు ప్రయత్నాలు, ఆచరణీయ కార్యక్రమాలు చేపట్టడానికి అంతర్జాతీయ శాంతి దినోత్సవం పాటిస్తారు. ప్రపంచంలో ఉన్న అన్ని ఖండాల నుంచి చిన్నారులు పంపిన నాణాలను కలిపి విరాళంగా వచ్చిన మొత్తంతో అసోసియేషన్ ఆఫ్ జపాన్ వారు ఐరాసకు ఒక గంటను బహూకరించారు. న్యూయార్క్‌లోని ఐరాస కేంద్ర కార్యాలయం ఆవరణలోని వెస్ట్‌కోర్ట్ తోటలో ఈ గంటను ఏర్పాటుచేశారు. ఏటా శాంతి దినోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలను ఈ గంటను మోగించిన తర్వాత దీని సమీపంలోనే నిర్వహిస్తారు. దేశాలు, జాతులు, సమూహాలు తీవ్ర ఘర్షణల్లో మునిగి తేలుతున్నప్పటికీ ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా కాల్పుల విరమణ ప్రకటిస్తూ శాంతికోసం పలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రపంచానికి శాంతిని ప్రబోధించేలా శాంతి గంటను మోగిస్తారు. 1981లో సెప్టెంబర్ 21న ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశం ప్రారంభ సందర్భంగా కోస్టారికా ఒక తీర్మానం సమర్పించింది.




# నాలుగు మంచి మాటలే... లెక్క

విశాఖపట్టణం, సెప్టెంబర్ 20, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబుకు తెలిసి వచ్చింది. జాతీయ స్థాయిలో బీజేపీ బలంగా ఉందని భావించిన చంద్రబాబు ఆ పార్టీకి దూరమయ్యే ఆలోచనలు ఇకపై చేయకపోవచ్చు. ఇప్పటికే కూటమిలో నాలుగో సారి ఉండటంతో ఈసారి మాత్రం బీజేపీ నాయకత్వం పై చాల ఎక్కువ ప్రేమను ఒలకబోస్తున్నారేమిటో అన్నది తెలుగుదేశం పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న టాక్. ఎందుకంటే.. చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ ఇలా ప్రశంసలు కానీ, పొగడ్తలు కానీ చేయలేదు. కాకపోగా.. తనకంటే దేశంలో సీనియర్ రాజకీయ నేత ఎవరున్నారంటూ ప్రశ్నించిన సందర్భాలు.. సమావేశాల్లో అన్న వ్యాఖ్యలు ఇప్పుడు అస్సలు వినపడటం లేదు. గతంలో అనేక సార్లు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం, ఆ తర్వాత విడిపోవడం వెంటవెటనే జరిగేది. కానీ ఈసారి అలా కాదు.. వీలుంటే మోదీ మీద నాలుగు మంచి మాటలు.. పార్టీపై కాసిని ప్రశంసలు కురిపిస్తున్నారు. దానికి ప్రధాన కారణం బీజేపీతో పెట్టుకుంటే తాము 2019 ఎన్నికలలో ఏమయ్యామో అర్థమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు ఢిల్లీలో చక్రం తిప్పేవారు. నాడు వాజ్ పేయి హయాం నుంచి మొదలు పెడితే చాలా సార్లు ఆయన మాట హస్తినలో వేదంగా మారింది. కానీ ఈసారి కేంద్ర ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ మద్దతు అవసరమయినా సరే కనీసం హస్తిన లో వేలు పెట్టేందుకు ఆయన ప్రయత్నం చేయడం లేదు. వీలుంటే తమ రాష్ట్రానికి కాసింత సాయం చేయమని అడుగుతున్నారే కానీ, ఎలాంటి బెదిరింపులు.. హెచ్చరికలు ఇప్పుడు చంద్రబాబులో కనిపించడం లేదు. . ఎందుకంటే తాను బీజేపీని వదులుకుంటే వెంటనే జగన్ కు ఆ పార్టీ మరింత దగ్గరవుతుంది. దానివల్ల రాజకీయంగా తాము నష్టపోతామని చంద్రబాబు భావించడం వల్లనేనన్నది రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాటలు. అందుకే మోదీ వద్ద బెదిరింపులు.. హెచ్చరికలు పనిచేయవని, కేవలం బతిమాలి.. మెచ్చుకోలు మాటలు చెప్పి రాష్ట్రానికి అవసరమైన మూటలు తెచ్చుకోవడమే మంచిదని చంద్రబాబు నాయుడుకు నాలుగో సారి కాని అర్థం కాలేదని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అందుకే రాష్ట్రంలో ఏ సంక్షేమం జరిగినా దానికి కూటమి ప్రభుత్వంలో ఉన్న బీజేపీని కూడా నాలుగు ముక్కలు కొనియాడి తర్వాత కాని జనసేన, టీడీపీ ప్రస్తావన తేవడం లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి అన్న నినాదం అందుకోవడమేకాకుండా, ఇటీవల నెహ్రూపై చంద్రబాబు చేసిన విమర్శలు చూస్తే పార్టీనేతలే మా నేతలో ఎంత మార్పు అని ఆశ్చర్యపోతున్నారు.

# జగన్ కు అండగా నిలుస్తున్న మండలి

అమరావతి, సెప్టెంబర్ 20, ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్పారు. శాసనసభకు హాజరుకావడం లేదని తేల్చేశారు. శాసనమండలిలో కూటమి ప్రభుత్వంతో తేల్చుకుంటామని చెబుతున్నారు. ప్రస్తుతం శాసనమండలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ప్రతిపక్ష హోదా కూడా ఉంది. ఆ పార్టీకి చెందిన నేత శాసనమండలి చైర్మన్గా కూడా ఉన్నారు. అసెంబ్లీలో 164 సీట్లతో కూటమికి ఏకపక్ష బలం ఉంది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా అక్కడ లేదు. దీంతో సభకు వెళ్లేందుకు జగన్ వెనుకడుగు వేస్తున్నారు. ప్రతిపక్ష హోదాతో ముడి పెడుతున్నారు. శాసనమండలిలో మాత్రం తేల్చుకుంటామని చెబుతున్నారు. కానీ అదే శాసనమండలిని వైసిపి హయాంలో రద్దుకు ప్రయత్నించారు. కానీ అదే శాసనమండలి ఇప్పుడు వైసీపీకి దిక్కుగా మారింది.వైయస్సార్ కాంగ్రెస్పార్టీ 2019లో అధికారంలోకి వచ్చింది. ఆ సమయంలో శాసనమండలిలో తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన బలం ఉంది. అప్పట్లో మండలి చైర్మన్గా టిడిపి నేత ఉండేవారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపి పావులు కదిపేది. బిల్లులు సైతం శాసనమండలిలో వీగిపోయేవి. మూడు రాజధానుల అంశానికి సంబంధించి బిల్లు కూడా శాసనమండలి ముందుకు వచ్చింది. అది కూడా వీగిపోవడంతో జగన్మోహన్ రెడ్డి దానిని ఒక సీరియస్ అంశంగా తీసుకున్నారు. 2020 జనవరిలో శాసనమండలిని రద్దుచేస్తూ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని రూపొందించారు. అది శాసనసభలో నెగ్గింది. ఓటింగ్ నిర్వహించగా 133 మంది ఎమ్మెల్యేలు మండలి రద్దుకు అనుకూలంగా ఓటు వేశారు. దానిని కేంద్రానికి నివేదించారు. కేంద్రం వద్ద ఆ బిల్లు పెండింగ్లో ఉండిపోయింది. క్రమేపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం శాసనమండలిలో పెరిగింది. తర్వాత శాసనమండలి రద్దు అనే అంశాన్ని మరిచిపోయింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.అయితే ఇప్పుడు అదే శాసనమండలిని నమ్ముకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఒకప్పుడు తాను రద్దు చేస్తాననుకున్న వ్యవస్థ ఇప్పుడు దిక్కు అయింది. శాసనమండలి చైర్మన్ తమ పార్టీ వారే కావడం.. శాసన మండలి లో వైసీపీ పక్ష నేతగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఉండడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గట్టిగానే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరో ఏడాది వరకు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పరవాలేదు. తరువాతే ఇబ్బందికర పరిస్థితులు తప్పవు. అయితే నాడు జగన్ నిర్ణయం తప్పు అని జగన్ ఒప్పుకున్నట్లు అయ్యింది. అప్పుడే శాసనమండలి రద్దు చేసి ఉంటే అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా పోయేది. గతంలో ఎన్టీఆర్ కూడా ఏకంగా శాసనమండలిని రద్దు చేశారు. మళ్లీ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పునరుద్ధరించారు. కనీసం తన తండ్రి పునరుద్ధరించారన్న వ్యవస్థను రద్దు చేయాలని చూశారు జగన్మోహన్ రెడ్డి. కానీ తన తండ్రి పునరుద్ధరించిన శాసనమండలి ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి దిక్కు అయింది. అందుకే అంటారు రాజకీయాల్లో దూకుడు నిర్ణయాలు పనికి రావని. శాసనమండలిని రద్దు చేస్తానని జగన్ ఆరాటపడ్డారు కానీ.. అదే శాసనమండలి ఇప్పుడు ఆయనకు దిక్కుగా మారడం నిజంగా గుర్తించాల్సిన అంశం.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో

## ముగిసిన సిట్ సోదాలు

అమరావతి,ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు సోదాలు ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్, చెన్నైలో చేపట్టిన సోదాలు ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దనాన్న కుమారుడు వైఎస్ అనిల్ రెడ్డి కార్యాలయాల్లో సమారు 7 గంటల పాటు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. హైదరాబాద్, కొండాపూర్లోని వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలో సోదాలు చేసి.. చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే.. అనిల్ రెడ్డికి సంబంధించి చెన్నైలో 9 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాలు కూడా ముగిసినట్లు అధికారులు వివరించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్




భారత పేసర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. భారత్ తరపున వంద టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన తొలి బౌలర్ గా నిలిచాడు.శుక్రవారం అబుధాబిలో ఒమన్ తో జరిగిన మ్యాచ్ లో తన ఈ ఘనత సాధించాడు. కేవలం 64వ మ్యాచ్ లోనే ఈ మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. అత్యంత వేగవంతంగా ఈ మార్కును చేరుకున్న తొలి పేసర్ గా రికార్డులకెక్కాడు. అతనికంటే ముందు అత్యంత వేగంగా రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. వీరిద్దరూ స్పిన్నర్లు కావడం విశేషం. ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లాను ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఔట్ చేసి, ఈ మైలురాయిని అర్షదీప్ చేరుకోవడం విశేషం. నిజానికి ఈ ఏడాది ప్రథమార్ధంలోనే 99 వికెట్ల మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. వందో వికెట్ ను చేరడానికి సుదీర్ఘకాలం వెయిట్ చేశాడు. ఫిబ్రవరిలో ముగిసిన ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ తర్వాత భారత్.. మళ్లీ టీ20 మ్యాచ్ లు ఆడకపోవడమే దీనికి కారణం. ఈ సిరీస్ ముగిశాక, ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఆ తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్, ఇంగ్లాండ్ లో భారత పర్యటన తదితర కారణాలతో ఇండియా పొట్టి ఫార్మాట్ లో ఆడలేదు. ఇటీవల ప్రారంభమైన ఆసియాకప్ తోనే తిరిగి పొట్టి ఫార్మాట్ ను భారత్ మొదలు పెట్టింది. అయితే పాకిస్తాన్, యూఏఈలతో జరిగిన మ్యాచ్ లో అర్షదీప్ కు తుదిజట్టులో అవకాశం రాకపోవడంతో, తను ఒమన్ తో మ్యాచ్ వరకు వెయిట్ చేయాల్సి వచ్చింది. నిజానికి వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్ కంటే ముందు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా లేదా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా చేరతాడని ఒక దశలో అనిపించింది. ఒమన్ తో మ్యాచ్ కు ముందు పాండ్యా ఖాతాలో 95 వికెట్లు ఉండగా, బుమ్రా ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. అయితే వీరిద్దరూ ఈ ఫార్మాట్లో రెగ్యులర్ గా ఆడుతుండటం, అర్షదీప్ బెంచ్ కే పరిమితం కావడంతో వంద వికెట్ల క్లబ్బులో తను చేరడంపై సందేహాలు నెలకొన్నాయి. ఏదేమైనా ఒమన్ తో మ్యాచ్ లో తను ఈ అనిశ్చితికి తెరదించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఒమన్ పై ఇండియా చెమటోడ్చి నెగ్గింది. అంతకుముందు అబుధాబి వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 56, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్ లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన ఒమన్.. ఓవర్లన్నీ ఆడి 4 వికెట్లకు 167 పరుగులు మాత్రమే చేసి, ఓడిపోయింది.

## సూర్యకుమార్ బ్యాటింగ్ కు ఎందుకు రాలేదు?

భారత్ - ఒమన్ మధ్య ఆసియా కప్‌లో లీగ్ దశ చివరి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. భారత బ్యాట్స్‌మెన్‌లు ఫోర్లు, సిక్సర్‌లతో చెలరేగిపోయారు, కానీ ఒమన్ బౌలర్లు భారత్ వికెట్లను వరుసగా కూల్చారు. ఒమన్ భారత్ ఆటగాళ్లలో ఎనిమిది మందిని పెవిలియన్‌కు పంపింది. అయితే పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ ప్యాడ్‌లు ధరించి కూర్చున్నాడు, కానీ భారత్ 8 వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా బ్యాటింగ్ చేయడానికి రాలేదు. టాస్ సమయంలో మొదట బ్యాటింగ్ ఎంచుకోవడానికి గల కారణాన్ని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వివరించారు. టాస్ గెలిచిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, 'ఈ టోర్నమెంట్‌లో గత రెండు మ్యాచ్‌లలో మాకు మొదట బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అందుకే ఒమన్‌తో జరిగే మ్యాచ్‌లో మేము మొదట బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాము'. కెప్టెన్ మాట్లాడుతూ, 'బ్యాటింగ్ చేయడం ద్వారా మేము జట్టు బ్యాటింగ్ సామర్థ్యాన్ని కూడా చూడాలనుకుంటున్నాము'. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నారు, కేవలం భారత జట్టులోని ఆటగాళ్లందరి బ్యాటింగ్‌ను చూడటానికి అతను మైదానం వెలుపల కూర్చున్నాడు.భారత బ్యాట్స్‌మెన్‌లు పరుగులు చేసినప్పటికీ, ఒమన్ బౌలర్లు వికెట్లు తీస్తూనే ఉన్నారు. భారత్ మొదటి వికెట్ 6 పరుగుల వద్ద రెండో ఓవర్లోనే పడిపోయింది. శుభ్‌మన్ గిల్ కేవలం 5 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడుతున్న అభిషేక్ శర్మ 38 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఈ రోజు మ్యాచ్‌లో సంజు శాంసన్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేశాడు. శాంసన్ 45 బంతుల్లో 56 పరుగులు చేసి అర్థ సెంచరీ సాధించాడు. అక్షర్ పటేల్ 26 పరుగులు, తిలక్ వర్మ 29 పరుగులు, హర్షిత్ రాణా 13 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. ఈ సమయంలో భారత్ వికెట్లు పడుతున్నప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ మైదానం వెలుపల కూర్చుని మ్యాచ్ చూస్తూనే ఉన్నాడు.ఓపెనర్లు అభిషేక్ శర్మ - శుభ్‌మాన్ గిల్ నుంచి



భారీ ఇన్నింగ్స్ ఆశించారు అభిమానులు. కానీ అనుకున్నట్లుగా జరగలేదు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్లు చివరికి పుంజుకున్నారు. 20 ఓవర్లు ముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి మొత్తం 188 పరుగులకు చేరుకుంది.మొదట్లోనే అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ఒమన్‌కు చెందిన అహ్మద్ షకీల్ చేతికి చిక్కారు. ఫైసల్ షా రెండో ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ ఆఫ్ స్టంప్‌ను పడగొట్టాడు. అయితే, సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌కు చక్కదిద్దే ప్రయత్నం చేశారు. స్థిరమైన రేటుతో పరుగులు బౌండరీలు కొట్టారు. పవర్ ప్లే ముగిసే సమయానికి స్కోరు 60-1.15 బంతుల్లో 38 పరుగులు చేసిన అభిషేఖ్ నిష్క్రమించాడు. తర్వాత వచ్చిన హార్దిక్ పాండ్యా ఒకే ఒక్క పరుగు చేసి అవుట్ అయ్యాడు. అయితే, అక్షర్ పటేల్ (13 బంతుల్లో 26) తిలక్ వర్మ (18 బంతుల్లో 29) స్కోరు బోర్డును ముందుకు నడిపించారు.సంజు శాంసన్ మరో ఎండ్‌లో గోడలా నిలబెట్టాడు (అతను 44 పరుగుల వద్ద ఉన్నప్పుడు క్యాచ్‌ను వదిలేశారు), హాఫ్ సెంచరీ చేశాడు. జట్టు 180o స్కోరును సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. 18వ ఓవర్‌లో 56 పరుగులు చేసిన తర్వాత అతను నిష్క్రమించాడు.

## పాండ్యా వండర్‌ఫుల్ క్యాచ్

ఆసియా కప్ 2025లో టీమిండియా వరుసగా మూడో విజయం సాధించింది. పసికూన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ విపరీతమైన ప్రయోగాలు చేయడంతో కాస్త ఉత్కంఠభరిత పోరుగా మారింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో అందరికి ప్రాక్టీస్ లభించేలా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లాన్ చేశాడు. మొదట తాను బ్యాటింగ్ కు రాకుండా ఇతర బ్యాట్స్‌మెన్లకు అవకాశం ఇవ్వగా.. ఆ తరువాత బౌలింగ్‌లో ఏకంగా ఎనిమిది మందితో బౌలింగ్ చేయించాడు. ఒమన్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా.. అందరీ హృదయాలను గెలుచుకుంది. బౌలింగ్‌లో భారత్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసి.. బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా ఆడింది. టీమిండియా బౌలర్లకు పెద్దగా వికెట్లు ఇవ్వలేదు. ఇద్దరు బ్యాట్స్‌మెన్లు అర్ధసెంచరీలతో మెరిశారు. ఒకదశలో ఒమన్ సంచలనం సృష్టించేలా కనిపించింది. అయితే హార్ధిక్ పాండ్యా అద్భుతమైన క్యాచ్ పట్టడంతో మ్యాచ్ టర్న్ అయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒమన్ ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ జతీందర్ సింగ్ (32), అమీర్ కలీమ్ తొలి వికెట్‌కు 56 పరుగులు జోడించారు. కలీమ్ 46 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 64 పరుగులు చేశాడు. వన్ డౌన్ బ్యాట్స్‌మెన్ హమ్మద్ మీర్జా (51) కూడా భారత బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. ఇక చివర్లో కాస్త హైడ్రామా నెలకొనగా.. పాండ్యా మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఒమన్ జట్టుకు 14 బంతుల్లో 40 పరుగులు అవసరం కాగా.. కలీమ్ దూకుడు మీదున్నాడు. హర్షిత్ రాణా వేసిన బంతిని భారీ షాట్ ఆడాడు. బౌండరీ లైన్ వద్ద హార్దిక్ పాండ్యా చాలా దూరం పరిగెత్తి గాలిలో ఒంటిచెత్తో సూపర్ అందుకున్నాడు. ఈ క్యాచ్‌తో ఒమన్ గెలుపు ఆశలు ఆవిరి అయ్యాయి. మ్యాచ్ పూర్తిగా భారత్ చేతుల్లోకి వచ్చేసింది. పాండ్యా అందుకున్న క్యాచ్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 15 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ 5 పరుగులకే ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ కు వచ్చిన సంజు సామ్సన్.. అంది వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 56 పరుగులు చేశాడు. పాండ్యా (1) రనౌట్ అవ్వగా.. అక్షర్ పటేల్ (26), తిలక్ వర్మ (29) రాణించారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ కు దిగలేదు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్, జితెన్ రామానంది, ఆమిర్ కలీం తలా రెండు వికెట్లు తీశారు.



## విధ్వంసం సృష్టించిన ఆసీస్ బ్యాటర్లు

భారత మహిళా క్రికెట్ జట్టుకు ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో చేదు అనుభవం ఎదురైంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇది నిర్ణయాత్మక మ్యాచ్. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మహిళల జట్టు ఏకంగా 412 పరుగులు చేసి, భారత బౌలర్లపై భారీగా ఆధిపత్యం చెలాయించింది. మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో భారత్‌పై ఒక జట్టు 400 పరుగుల మార్కును దాటడం ఇదే మొదటిసారి. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ల ధాటికి భారత బౌలర్లు నిస్సహాయంగా మారారు. ముఖ్యంగా, బేత్ మూనీ తన తుఫాన్ బ్యాటింగ్‌తో కేవలం 138 పరుగులు చేసింది. ఆమెతో పాటు జార్జియా వాల్ (81), ఎలిస్ పెర్రీ (68) కూడా హాఫ్ సెంచరీలు సాధించి జట్టు భారీ స్కోరుకు సహాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఏకంగా 60 ఫోర్లు, 5 సిక్సులు బాదారు. కేవలం బౌండరీల నుంచే వారు 270 పరుగులు రాబట్టారు.మహిళల వన్డే క్రికెట్‌లో ఇప్పటివరకు ఏ జట్టు కూడా భారత్‌పై 400 పరుగులు చేయలేదు. ఈ రికార్డు కూడా ఆస్ట్రేలియా పేరిటే ఉంది. గతంలో 2024లో భారత్‌పై ఆస్ట్రేలియా 371 పరుగులు చేసింది, ఆ మ్యాచ్‌లో వారు 122 పరుగుల భారీ తేడాతో విజయం సాధించారు. ఇప్పుడు ఆ రికార్డును ఆస్ట్రేలియా జట్టు తానే అధిగమించి, 412 పరుగులు చేసి కొత్త రికార్డు సృష్టించింది. ఇది ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భారత్‌పై వన్డే క్రికెట్‌లో అత్యధిక స్కోరు చేసిన టాప్ 4 జట్లలో



ఆస్ట్రేలియానే ఉంది. భారత బౌలర్లు ఈ మ్యాచ్‌లో చాలా నిరాశపరిచారు. అరుంధతి రెడ్డి 3 వికెట్లు తీసినప్పటికీ, ఆమె 86 పరుగులు ఇచ్చింది. రేణుక ఠాకూర్, దీప్తి శర్మ చెరో రెండు వికెట్లు తీసుకోగా, క్రాంతి గౌడ్, స్నేహ్ రాణా ఒక్కో వికెట్ పడగొట్టారు. స్నేహ్ రాణా, దీప్తి శర్మ మినహా మిగతా భారత బౌలర్లందరూ ఓవర్‌కు 8కి పైగా ఎకానమీ రేట్‌తో పరుగులు సమర్పించుకున్నారు. ఈ పేలవ ప్రదర్శన భారత్‌కు పెద్ద సవాలుగా నిలిచింది.కాగా సొంతగడ్డపై ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లోని ఆఖరి మ్యాచ్‌లో టీమిండియా పింక్ జెర్సీలో బరిలోకి దిగింది. ఇప్పటికే ఇరు జట్లు చెరొక మ్యాచ్ గెలవడంతో మూడో వన్డే సిరీస్ డిసైడర్‌గా మారింది. న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకోగా.. టీమిండియా ఫీల్డింగ్‌కు దిగింది. అయితే టీమిండియా రెగ్యూలర్ బ్లూ జెర్సీలో కాకుండా పింక్ జెర్సీలో ఆడుతోంది.మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో బీసీసీఐ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ఆసీస్‌తో ఆఖరి మ్యాచ్‌లో టీమిండియా పింక్ జెర్సీలో బరిలోకి దిగింది. ఈ మేరకు బీసీసీఐ ఓ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు పేసర్ స్నేహ్ రాణా బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ చర్యల గురించి మాట్లాడారు. 'ప్రతిరోజు మనం ఊహించని పరిస్థితుల కోసం శిక్షణ తీసుకుంటాం. అందుకు ఈ జెర్సీ మీరు సిద్ధంగా ఉండాలని గుర్తుచేస్తుంది. రొమ్ముల స్వీయ పరీక్షను నెలవారీ అలవాటుగా చేసుకుని, రొమ్ము క్యాన్సర్ నివారణకు కృషి చేద్దాం.'అని హర్మన్ ప్రీత్ కౌర్ పిలుపునిచ్చింది.'ఈ పింక్ జెర్సీ కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు. ఇది ప్రాణాలను కాపాడుకునే అలవాటును చేసుకోవాలని సూచిస్తుంది. రొమ్ము క్యాన్సర్‌కు వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం. జీవితాన్ని నిలబెట్టుకుందాం' అని స్నేహ్ రాణా పేర్కొంది.

## గాయపడ్డ భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్

ఆసియా కప్ 2025లో ఒమన్‌తో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ గాయపడ్డాడు. తలకు బలంగా తగిలి మైదానం మధ్యలో నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఒమన్ ఇన్నింగ్స్‌లో క్యాచ్ పట్టేందుకు ప్రయత్నిస్తుండగా పటేల్ గాయపడ్డాడు. మిడ్-ఆఫ్ నుంచి పరిగెత్తి శివం దుబే వేసిన బ్యాక్-ఆఫ్-లెంగ్త్ డెలివరీని క్యాచ్ చేయడానికి ప్రయత్నించాడు. అది హమ్మద్ మీర్జా బ్యాట్ అంచుకు తగిలింది.పటేల్ బంతిని అందుకోగలిగాడు. కానీ, క్యాచ్‌ను మిస్ అయ్యాడు. ఎందుకంటే అది అతని చేతుల నుంచి జారిపోయింది. అతను ఆ ప్రయత్నంలో సమతుల్యతను కోల్పోయాడు. తల నేలపై గట్టిగా తగిలింది. ఆ తర్వాత అతను మైదానం నుంచి వెళ్ళిపోయాడు. భారత జట్టు 21 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ పటేల్ గాయం గురించి అప్‌డేట్ అందించాడు. మ్యాచ్ తర్వాత పటేల్ బాగానే ఉన్నట్లు అతను చెప్పాడు.మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో టి దిలీప్ మాట్లాడుతూ- 'నేను ఇప్పుడే అక్షర్‌ని చూశాను, అతను ఇప్పుడు బాగానే ఉన్నాడు. ఆ గాయం గురించి నేను చెప్పగలిగేది అంతే' అని చెప్పుకొచ్చాడు.ప్రస్తుత టోర్నమెంట్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తొలిసారి బ్యాటింగ్ చేసి 13 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 26 పరుగులు చేశాడు. అతను ఒకే ఒక ఓవర్ వేసి నాలుగు పరుగులు ఇచ్చాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ ఎనిమిది ఓవర్లలో 188 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఒమన్ బలమైన సవాలు విసిరింది. కానీ, లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 164 పరుగులు మాత్రమే చేయగలిగింది.ఈ మ్యాచ్‌తో, ఆసియా కప్ 2025 గ్రూప్ దశ ముగిసింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లు శనివారం ప్రారంభమవుతాయి. భారత్ ఆదివారం పాకిస్తాన్‌తో తన మొదటి సూపర్ ఫోర్ మ్యాచ్ ఆడనుంది.

## సూపర్-4లో భారత్‌కు భారీ ముప్పు

ఆసియా కప్ 2025లో భాగంగా మరోసారి భారత్-పాక్ పోరుకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 21న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇరు జట్లు సూపర్-4 తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. గత గ్రూప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించినప్పటికీ.. సూపర్-4లో టీమిండియా అప్రమత్తంగా ఉండటానికి 5 ముఖ్య కారణాలు ఉన్నాయి.పాకిస్థాన్ క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత అంచనాకు అందని జట్టుగా పరిగణిస్తారు. వారు గెలిచే మ్యాచ్‌లను కూడా ఊహించని విధంగా కోల్పోతారు. అదే విధంగా ఓడిపోయే మ్యాచ్‌లను కూడా గెలిచేస్తారు. ఇటీవల కాలంలో ఫామ్ సరిగ్గా లేకపోయినా.. ఒకే మ్యాచ్‌లో జట్టు మొత్తం తమ ఆటతీరును మార్చేసి ప్రమాదకరంగా మారే సత్తా వారికుంది. పాక్ జట్టును తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు.ఏ జట్టు అయినా ఎక్కువ కాలం మంచి ఫామ్ లో ఉన్నప్పుడు.. అప్పుడప్పుడు ఓ చెత్త మ్యాచ్ ఆడే అవకాశం ఉంటుంది. 2023 ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టుకు ఇదే జరిగింది. టీమిండియా టీ20 ఫార్మాట్లో చాలా కాలంగా అద్భుతంగా రాణిస్తోంది. ఒకవేళ పాకిస్థాన్‌తో జరిగే కీలకమైన మ్యాచ్‌లో ఇలాంటి ప్రదర్శన ఎదురైతే.. అది భారత్‌కు ఇబ్బందికరంగా మారుతుంది. గత 7 మ్యాచ్‌లలో పాకిస్థాన్ పై భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు.పాకిస్థాన్ జట్టుకు దుబాయ్ స్టేడియంలో ఆడిన అనుభవం చాలా ఎక్కువ. ప్రపంచ కప్ చరిత్రలో భారత్ కు పాకిస్థాన్ చేతిలో ఒక్కసారి మాత్రమే ఓటమి ఎదురైంది. అది కూడా దుబాయ్ స్టేడియంలోనే కావడం గమనార్హం. పాకిస్థాన్ ఈ మైదానంలో 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇతర ఏ జట్టు కూడా 15 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఈ మైదానంపై ఉన్న అవగాహన వారికి ఒక అదనపు బలంగా పనిచేస్తుంది.గ్రూప్ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో పాకిస్థాన్ అవమానాన్ని ఎదుర్కొంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడం, ఆ తర్వాత ఏకపక్షంగా ఓడిపోవడం, మ్యాచ్ తర్వాత కూడా కరచాలనం చేయకపోవడం వంటి ఘటనలు పాకిస్థాన్ ఆటగాళ్లలో ప్రతీకార జ్వాలలను రగిలించాయి. దీనికి తోడు రిఫరీని తొలగించాలనే వారి డిమాండ్ కూడా తిరస్కరించబడింది. ఐసీసీ కూడా వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇవన్నీ కలిసి పాకిస్థాన్‌కు మరింత కసిని పెంచుతాయి.2022లో టీ20 ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్‌లో కూడా ఇదే యూఏఈలో భారత్ పాకిస్థాన్‌పై గ్రూప్ మ్యాచ్‌లో విజయం సాధించింది. కానీ ఆ తర్వాత సూపర్-4లో పాకిస్థాన్ టీమిండియాను ఓడించింది. ఆ మ్యాచ్ కూడా ఇదే మైదానంలో జరిగింది. అదే చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవడం భారత జట్టుకు చాలా అవసరం. గతంలో ఎదురైన ఓటమిని భారత్ దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా ఆడాలి.




శ్రీచక్ర





# మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..





కాకరకాయ ప్రపంచంలో అత్యంత ఇష్టపడే కూరగాయలలో ఒకటి కాదు, కానీ మీరు మీ ఆహారంలో చేర్చుకోగల అత్యంత పోషకమైన కూరగాయలలో ఇది ఒకటి. మీరు ఈ వింత చేదు కాకరకాయను కొన్ని రోజులు తినడం ప్రారంభిస్తే, దాని రుచి మీ నాలుకపై పెరగడం ప్రారంభించి, క్రమంగా మీరు దాని అభిమాని అవుతారు. కూరగాయల్లో ఒకటైన ఈ కాయ చేదుగా ఉన్నా, ఇందులోని ఔషధ గుణాలను చూసిన మన పెద్దలు ఎన్నో రోగాలకు ఔషధంగా వాడుతున్నారు. మధుమేహానికి సరైన ఔషధం మరియు ఆహారం. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాజా కాకరకాయ రసాన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి మరియు డయాబెటిస్‌కు సంబంధించిన లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా ఊబకాయం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్ మొదలైనవి.కాకరకాయ రుచి మనకు నచ్చకపోయినా, అందులోని విలువైన పోషకాలు విటమిన్ ఎ, బి మరియు సి పుష్కలంగా లభిస్తాయి. ఇది కాకుండా, కెరోటిన్, బీటాకెరోటిన్, లుటిన్, ఐరన్, జింక్, పొటాషియం, మెగ్నీషియం మరియు మాంగనీస్ వంటి ఫ్లేవనాయిడ్లు కూడా ఉన్నాయి. ఇది కాకుండా, పొట్లకాయ రసంలో అద్భుతమైన మొత్తంలో కరిగే ఫైబర్, రెట్టింపు కాల్షియం, పొటాషియం మరియు అధిక స్థాయి బీటా కెరోటిన్ వంటి పోషకాలతో నిండిన ఈ చేదు కాకరకాయ మీ బరువు తగ్గించే పనిని చాలా వేగవంతం చేస్తుంది. కాకరకాయ రసం కొవ్వు కణాలను నాశనం చేస్తుందని మరియు కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా మరియు పెరుగుదలను నిరోధిస్తుందని తాజా పరిశోధనలో తేలింది.కాకరకాయ ఊబకాయం చికిత్సకు సహజ ఏజెంట్‌గా సహాయపడుతుందని నిర్ధారించారు. కాబట్టి మీరు ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి నిమ్మరసం లేదా ఇతర డిటాక్స్ డ్రింక్స్ తీసుకుంటే, ఒకసారి దాని స్థానంలో కాకరకాయ రసం తీసుకోండి. అది ఎలా పనిచేస్తుందో చూడండి. కాకరకాయ రసం స్థూలకాయాన్ని ఎలా తగ్గించగలదో ఈ కథనంలో తెలుసుకుందాం.కాకరకాయలో మూడు ముఖ్యమైన లక్షణాలు మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. ముఖ్యముగా, ఇందులోని క్యారంటిన్ అనే పోషకం రక్తంలో గ్లూకోజ్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది, విసిన్ (పాలీపెప్టైడ్-పి) అనే పోషకం ఇన్సులిన్‌తో సమానమైన లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ రెండు లక్షణాలు టైప్ 2 డయాబెటిస్‌తో సహా అన్ని మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.టైప్ 2 మధుమేహ వ్యాధిగ్రస్తుల శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసినప్పటికీ, శరీరంలోని కణాలు దానిని ఉపయోగించడంలో విఫలమవుతాయి, కాబట్టి రక్తంలోని గ్లూకోజ్ ఉపయోగించకుండా బయటకు వెళ్లిపోతుంది. టైప్ 1 డయాబెటిస్ వారి శరీరంలో తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయదు. కాబట్టి గ్లూకోజ్ ఉపయోగించబడదు.ఎథ్నోఫార్మాకోల్జీ అనే మెడికల్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, క్రమం తప్పకుండా 2000 మిల్లీగ్రాముల కాకరకాయ రసాన్ని తీసుకునే టైప్ 2 డయాబెటిస్‌లో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు గణనీయంగా తగ్గాయి. అలాగే, కాకరకాయలోని వెజిటబుల్ ఇన్సులిన్ టైప్ 1 డయాబెటిక్స్ రక్తంలో ఇన్సులిన్ ప్రత్యామ్నాయంగా పని చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కెమిస్ట్రీ అండ్ బయాలజీ అనే మరో జర్నల్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, కాకరకాయ యొక్క చేదు రుచి మధుమేహ వ్యాధిగ్రస్తుల



ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు వారి రక్తం నుండి గ్లూకోజ్‌ను ఉపయోగించుకోవడంలో సహాయపడుతుంది మరియు గ్లైసెమిక్ సూచికను మెరుగుపరుస్తుంది.మధుమేహ వ్యాధిగ్రస్తులు మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ యాభై నుండి వంద మిల్లీలీటర్ల తాజా కాకరకాయ రసాన్ని తీసుకోవడం మంచిది. అంటే, సుమారు 900 మిల్లీగ్రాముల సాంద్రీకృత కాకరకాయ రసాన్ని లేదా 10-50 ఎశ్రీ/రోజు టింక్చర్ యొక్క ఔషధ మోతాదును తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కాకరకాయ రసం తీసుకోవడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు:కాకరకాయలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయి. ఇది గుండెపోటు మరియు స్ట్రోక్ అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది. కాకరకాయ కూడా రక్తపోటును ఆరోగ్యకరమైన పరిమితుల్లో ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలోకి వచ్చే సోడియం లవణాలు రక్తపోటును ప్రభావితం చేయనందున ఇది సాధ్యమవుతుంది.కాకరకాయ రసం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది మరియు కాలేయానికి సంబంధించిన వివిధ సమస్యల నుండి రక్షిస్తుంది. ఒక పరిశోధన ప్రకారం, కాకరకాయ రసం తీసుకోవడం కాలేయం యొక్క యాంటీఆక్సిడెంట్ కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది.కాకరకాయ రసంలోని యాంటీ ఆక్సిడెంట్ గుణం అనేక యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంది, అలర్జీలను నయం చేస్తుంది మరియు కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే, ఇందులోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యం-నష్టపరిచే ఆక్సిజన్ రాడికల్స్‌ను నివారిస్తాయి మరియు కణాలు సరిగ్గా పనిచేయడంలో సహాయపడతాయి. ఈ జ్యూస్‌లోని యాంటీ క్యాన్సర్ మరియు యాంటీ ట్యూమర్ లక్షణాలు ప్రోస్టేట్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ మరియు సర్వైకల్ క్యాన్సర్ వ్యాప్తి చెందకుండా నిరోధిస్తాయి.కాకరకాయ రసంలో విటమిన్లు, ఖనిజాలు మరియు కరిగే ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఈ కరిగే ఫైబర్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది మరియు కడుపు నిండిన అనుభూతిని కలిగించడం ద్వారా అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. అలాగే విటమిన్లు మరియు ఖనిజాలు జీవరసాయన ప్రక్రియను వేగవంతం చేస్తాయి. అలాగే, ఇందులో కేలరీలు, కొవ్వు మరియు కార్బోహైడ్రేట్లు చాలా తక్కువగా ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.కాకరకాయ రసాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి శుక్లాలు వంటి దృష్టి సంబంధిత సమస్యలు నయమవుతాయి. ఈ జ్యూస్‌లోని బీటా కెరోటిన్ మరియు విటమిన్ ఎ కళ్లకు మేలు చేస్తుంది మరియు కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కళ్ల చుట్టూ ఉన్న నల్లటి వలయాలను సరిచేయడంలో కూడా కాకరకాయ రసం సహాయపడుతుంది.కాకరకాయ రసంలో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు చర్మ స్థితిస్థాపకతను పెంచుతాయి, వృద్ధాప్య సంకేతాలను ఆలస్యం చేస్తాయి మరియు ఫైన్ లైన్స్ కనిపించకుండా చేస్తాయి. ఇది మొటిమలు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి సమస్యల నుండి చర్మాన్ని కాపాడుతుంది మరియు హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి కూడా రక్షిస్తుంది. కాకరకాయ రసాన్ని తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం మరియు చివర్లు చీలిపోవడం నివారించి జుట్టుకు బలం చేకూరుతుంది.ఈ రసాన్ని మితంగా తీసుకోవాలి. అతిగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి మరియు విరేచనాలు వస్తాయి. గర్భిణీ స్త్రీలు చాలా తక్కువ మొత్తంలో మాత్రమే తీసుకోవాలి, ఎందుకంటే ఇది గర్భాశయాన్ని ఉత్తేజపరుస్తుంది మరియు అకాల పుట్టుకకు దారితీస్తుంది.

## ఈ వేసవికాలంలో చర్మం చల్లగా ఉండటానికి సూపర్ ఫేస్ ప్యాక్!



వేసవి ప్రారంభంతో, చాలామంది ఎండలో వెళ్ళడానికి భయపడుతున్నారు. ఏప్రిల్, మేనెల్లో ఎండలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, ఈ సమయంలో ఆరోగ్యంతో పాటు, చర్మ సంరక్షణ కూడా ముఖ్యమే. మీరు ఎండలో వెళ్ళినప్పుడు, మీరు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, చర్మం బర్న్ అవుతుంది. ఇంకా వేసవిలో చెమట కారణంగా చర్మ రంధ్రాలు మూసుకోవడం, చర్మ రంగు మారడం, వాపు వంటి సమస్యలు ఉంటాయి.అంతేకాక, ఎండలకు చర్మ రంగులో కూడా మార్పు వస్తుంది. చర్మం బర్న్ అయినట్లు, నల్లగా స్కిన్ టాన్ ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి, చర్మ కణాలను చల్లగా మరియు రిఫ్రెష్ చేయడానికి వేసవిలో కొన్ని ఫేస్ ప్యాక్‌లను ఉపయోగించడం మంచిది. అందుకోసం చర్మాన్ని చల్లటి నీటితో శుభ్రపరుచుకోవడం మరియు శరీరాన్ని చల్లగా ఉంచడం మాత్రమే సరిపోదు. వీటి నివారణకు ఇంట్లోనే కోల్డ్ మాన్క్ లను ఉపయోగించవచ్చు.ఎండాకాలంలో మీ చర్మం చల్లగా ఉండటానికి సహాయపడే ఫేస్ ప్యాక్‌లు ఇక్కడ ఉన్నాయి. పండ్లు శరీరాన్ని చల్లబరుస్తున్న పండ్ల మాదిరిగా చర్మానికి చల్లగా సహాయపడతాయి. సాధారణ పదార్థాలతో చర్మం కోసం ఫేస్ ప్యాక్ ఎలా ఉంచాలో చూద్దాం..మామిడి వేసవిలో లభిస్తుంది. 1 టేబుల్ స్పూన్ మామిడి గుజ్జు తీసుకొని, 1 టేబుల్ స్పూన్ గోల్డ్ క్రీమ్, 1 టేబుల్ స్పూన్ చల్లని పాలు వేసి ముఖం, చేతులు మరియు కాళ్ళను కడగాలి. ఇది వేసవిలో చర్మం చల్లగా ఉంచడంలో సహాయపడుతుందిమీరు ఎక్కువ కాలం జీవించాలనుకుంటున్నారా?: అత్యధిక ఆయుర్దాయం ఉన్న 4 దేశాలు ఇవే!మీరు ఎక్కువ కాలం జీవించాలనుకుంటున్నారా?: అత్యధిక ఆయుర్దాయం ఉన్న 4 దేశాలు ఇవే!పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. వేసవిలో పుచ్చకాయ కొనుగోలు చేసే వారి సంఖ్య అత్యధికం. మీ ఇంటిలో పుచ్చకాయ ఉంటే, 1/2 కప్పు పుచ్చకాయ గుజ్జు 1 టేబుల్ స్పూన్ పెరుగుతో కలపండి, ముఖం, చేతులు మరియు కాళ్ళపై రుద్దండి మరియు చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.చినీఎవని'బ ఆజీఎ 2023: మహిళా సీనియర్ న్యాయవాదుల సంఖ్య మరీ ఇంత తక్కువా? గణాంకాలు ఏం చెబుతున్నాయంటే..చినీఎవని'బ ఆజీఎ 2023: మహిళా సీనియర్ న్యాయవాదుల సంఖ్య మరీ ఇంత తక్కువా? గణాంకాలు ఏం చెబుతున్నాయంటే..అరటిపండును మెత్తగా పేస్ట్ చేసి ముఖం , కాళ్ళు, చేతులకు అప్లై చేసి మర్దన చేయాలి. ఇది వేసవిలో చర్మం చల్లగా ఉండటానికి సహాయపడుతుంది.మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ ఇలా తయారుచేయండి..

## తెల్ల జుట్టును నల్లగా మార్చే న్యాచురల్ హెయిర్ ప్యాక్ లు ..!!

నేటి యువతలో చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గ్రే హెయిర్. బాల్యంలో లేదా యుక్తవయస్సులో జుట్టు తెల్లగా కలిగి ఉండటం వారిని చాలా ఇబ్బందులకు గురిచేసే విషయం. అయితే, ఇవేమీ పరిష్కరించలేని సమస్యలు కావు. నేచురల్‌గా గ్రే హెయిర్‌ను తిరిగి నల్లగా మార్చడానికి అనేక మార్గాలు ఉన్నాయి. తలపై పదే పదే బ్లీచింగ్ లేదా కెమికల్స్ అప్లై చేయడం వల్ల రంగు మొత్తం తొలగిపోతుందని బ్యూటీషియన్ నిపుణులు అంటున్నారు.జుట్టుకు రసాయనాలు పూస్తే, జుట్టు పెరుగుదల మరియు నాణ్యత తగ్గుతుంది. అలాగే మరింత జుట్టు నెరవడానికి దారితీస్తుంది. నేచురల్ రెమెడీస్ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ కలిగించకుండా మీ జుట్టు పెరుగుదలకు మరియు జుట్టు ఆరోగ్యానికి సహాయపడతాయి. యుక్తవయస్సు రాకముందే జుట్టు నెరిసిపోతున్నవారు? ఇప్పటికే తెల్ల జుట్టు ఉన్న వారు కూడా ఈ క్రింద పరిచయం చేసిన హోం రెమెడీస్ ను ఎలా ఉపయోగించాలో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.అకాల బూడిద జుట్టుకు అనేక కారణాలు ఉన్నాయి. జన్యుశాస్త్రం నుండి పర్యావరణ కారకాల వరకు అనేక అంశాలు ఉండవచ్చు.వంశపారంపర్యత: పురుషులు, మహిళలు మరియు పిల్లలలో జుట్టు అకాల నెరసిపోవడానికి ప్రధాన మరియు సాధారణ కారకాల్లో ఒకటి. చరిత్రలో మీరు దీనిని అనుసరించే అవకాశం



ఎక్కువగా ఉంది. బూడిద లేదా తెల్లటి జుట్టు జన్యుపరంగా సంక్రమిస్తుంది.గర్భధారణ సమయంలో ఒత్తిడి చాలా నష్టాన్ని కలిగిస్తుందా? దానికి సింపుల్ సొల్యూషన్నర్భధారణ సమయంలో ఒత్తిడి చాలా నష్టాన్ని కలిగిస్తుందా? దానికి సింపుల్ సొల్యూషన్స్మెలనోసైట్స్ అని పిలువబడే జుట్టు మూలాల్లోని కణాలు రెండు పిగ్మెంట్లను ఉత్పత్తి చేస్తాయి. ఈ రెండు వర్ణద్రవ్యం అణువులు, పియోమెలనిన్ మరియు యూమెలనిన్, మానవులకు వారి సహజ జుట్టు రంగును అందిస్తాయి. కానీ కాలక్రమేణా ఇవి సెల్ ఉపరితలంపై మెలనోజోమ్‌ల ఉత్పత్తి ద్వారా క్రమంగా తగ్గుతాయి. అందువల్ల, జుట్టు యొక్క రూపాన్ని బూడిదరంగు లేదా తెల్లగా మారవచ్చు.ఒత్తిడి అనేది ఎవరినైనా ఎప్పుడైనా ప్రభావితం చేసే విషయం. మీరు అనుభవిస్తున్న ఒత్తిడితో, మీ శరీరం ఎలా అనిపిస్తుంది మరియు ఎలా ఉంటుందో మీరు శ్రద్ధ వహించాలి. ఈ రకమైన అసౌకర్యం కింద మీలో ఎలాంటి మూడ్‌లు లేదా ప్రవర్తనలు ఉత్పన్నమవుతాయో కూడా ఇది నిర్ణయిస్తుంది. ఇది భావోద్వేగ, శారీరక లేదా రెండూ కావచ్చు.విటమిన్ ః-12 నాడీ వ్యవస్థ ఆరోగ్యం, మెదడు పనితీరు మరియు గుండె కండరాల అభివృద్ధిని ప్రోత్సహించే అవసరమైన మరియు అవసరమైన విటమిన్. ఇది ఎర్ర రక్త కణాలను తయారు చేయడంలో కూడా సహాయపడుతుంది. మన శరీరాలు ఎక్కువగా నీరు (సుమారు 90 శాతం), చేపలు లేదా మాంసంలో లభించే ప్రోటీన్లు మరియు రక్తపోటును నియంత్రించడానికి పొటాషియం వంటి ఖనిజాలతో తయారు చేయబడినందున మనకు ఇది అవసరం.బ్లాక్ టీ హెయిర్ మాస్క్: బ్లాక్ టీ ని మీ తలకు ఉపయోగించడం ద్వారా త్వరలో మీరు మార్పులు చూస్తారు. తలస్నానం చేసిన తర్వాత తలారా బ్లాక్ టీ వాటర్ పోసుకోవడం వల్ల తెల్ల జుట్టు కూడా తిరిగి నల్లగా మారుతుంది. అంతే కాదు జుట్టుపై బ్లాక్ టీ పడగానే జుట్టు మంచి షైనింగ్ తో న్యాచురల్ గా మెరుస్తుంటుంది.కొబ్బరి నూనె తర్వాత మంచి బ్యూటీ బెనిఫిట్స్ కలిగినది బాదం నూనె. చాలా మొండిగా మారిన తెల్లజుట్టను నివారించడానికి బాదం నూనెను గోరువెచ్చగా వేడి చేసి తలకు అప్లై చేసి బాగా మసాజ్ చేయండి. ఈ నూనెలో ఉండే విటిమన్ ఇ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. తెల్లజుట్టును నివారిస్తుంది.తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఒక బంగాళదుంపను తీసుకుని ఉడికించి , ఆ నీటితో జుట్టును శుభ్రం చేసుకోండి. దీని తర్వాత కొద్దిగా పెరుగును తలకు పట్టించి 10 నిముషాల తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయండి.జుట్టు మూలాల నుండి వెంట్రుకల పొడవునా బ్లాక్ కాఫీని అప్లై చేయండి. ఇలా చేయడం వల్ల నల్ల జుట్టు తెల్లగా మారుతుంది. ఈ చిట్కాతో జుట్టు నల్లగా మారడానికి కొంచెం ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఇది సురక్షితమైనది. ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.యాను నీటిలో వేసి ఉడికించి, వాటిని మెత్తగా పేస్ట్ చేయాలి. దీన్ని నేరుగా జుట్టుకు అప్లై చేయండి. ఈ రెమెడీని నెలలో మూడు సార్లు చేస్తే మీ తెల్ల జుట్టు బ్లాక్ గా మరియు బ్యూటిఫుల్ గా మారుతుంది.కొబ్బరి నూనె యొక్క అద్భుతమైన ప్రయోజనాలన్నీ మీకు తెలుసు. ఎక్కువగా మనం రోజూ జుట్టుకు కొబ్బరినూనె రాసుకుంటాం. కొబ్బరి నూనెతో కరివేపాకును ఉపయోగించండి. ఇది జుట్టు పెరుగుదల మరియు పోషణలో సహాయపడే చాలా ప్రభావవంతమైన సమ్మేళనం. ఈ మాయిశ్చరైజింగ్ ట్రీట్‌మెంట్ ఉపయోగించిన తర్వాత మీ తలకు మసాజ్ చేయండి. ఇది మీ జుట్టును నల్లగా మారుస్తుంది.అకాల బూడిదను నివారించడానికి ఉల్లిపాయలు పురాతన నివారణలలో ఒకటి. మరియు ఇది ఎల్లప్పుడూ మీ జుట్టు సంరక్షణ దినచర్యలో ఒక మూలవస్తువుగా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయలు బూడిద వెంట్రుకలను భర్తీ చేయడమే కాకుండా వాటి విటమిన్ సితో అద్భుతమైన మెరుపును కూడా జోడిస్తాయి.ఒకరి జుట్టుకు గోరింటను అప్లై చేసే ప్రసిద్ధ సంప్రదాయం సౌందర్య ప్రయోజనాల కోసం మాత్రమే కాదు, ఇది అకాల తెల్లజుట్టును నివారించడంలో కూడా సహాయపడుతుంది.

## తీవ్రమైన ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారా? ఐతే ఈ డైట్ ఫాలో అవ్వండి...

మన శరీరంలోని అనేక వ్యాధులకు వాపు, మంట కూడా కారణం. మీరు అనారోగ్యంతో ఉన్నప్పుడు లేదా మీ శరీరంలో వాపు ఉన్నప్పుడు, మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి చాలా పోరాడాలి. కొందరికి ఏదైనా ఆహారం లేదా ఔషధం తీసుకున్న వెంటనే మంట వస్తుంది. ఇది శరీరానికి హాని కలిగించే ఈ వాపు.అటువంటి దీర్ఘకాలిక మంటను ఎలా పరిష్కరించాలి? మనకు తరచుగా ఇన్ఫ్లమేటరీ ఇన్‌ఫెక్షన్లు రావడానికి కారణం మన శరీరంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు తక్కువగా ఉండడమే. కాబట్టి ఈ యాంటీ ఇన్ఫ్లమేటరీ నేచర్‌ని పెంచుకోవడానికి మనం తప్పనిసరిగా యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ ప్లాన్‌ను పాటించాలి. అందుకే మేము కొన్ని ఆహారాలను సిఫార్సు చేస్తున్నాము. ఈ ఆహారాలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.వాపు ఉన్నవారు కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. వీటిలో ఇవి ఉన్నాయి: ప్రాసెస్ చేసిన మాంసాలు, చక్కెర ఆహారాలు మరియు పానీయాలు, వేయించిన తెల్ల రొట్టె, తెల్ల పాస్తా, కూరగాయల నూనె, సోయాబీన్ నూనె, గ్లూటెన్-రకం ఆహారాలు, ప్రాసెస్ చేసిన చిప్స్, ఆయిల్ ఫుడ్స్, అదనపు ఆల్కహాల్ మరియు ఇలాంటి కార్బోహైడ్రేట్ ఆహారాలను నివారించండి.మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ మన శరీరంలో యాంటీఆక్సిడెంట్లను పెంచుతుంది మరియు సెల్ డ్యామేజ్‌ను నివారిస్తుంది. ఈ కణాలే వ్యాధి ప్రమాదాన్ని కలిగిస్తాయి. కాబట్టి యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ మీకు ఈ విధంగా ప్రయోజనం చేకూరుస్తుంది.దీర్ఘకాలిక మంటను కూడా యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్‌తో నయం చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాసిస్, ఇన్ఫ్లమేషన్, ఆస్తమా, పెద్దప్రేగు శోథ, మధుమేహం, ఊబకాయం, గుండె జబ్బులు, లూపస్, మెటబాలిక్ సిండ్రోమ్, హషిమోటోస్ వ్యాధి వంటి వ్యాధులను నివారిస్తుంది. స్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి ఈ 8రకాల ప్రొటీన్ ఫుడ్స్ తినండిస్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి ఈ 8రకాల ప్రొటీన్ ఫుడ్స్ తినండియాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ గ్రీన్స్, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్, చెర్రీస్, బ్లాక్ ఎండుద్రాక్ష, బ్రోకలీ, కాలీఫ్లవర్, బీన్స్, చిక్కుళ్ళు, గ్రీన్ టీ, రెడ్ వైన్, అవకాడో, ఆలివ్ ఆయిల్, కొబ్బరి, వాల్నట్, బాదం, పైన్ గింజలు, పిస్తాపప్పులు, పసుపు, బెరడు, ముదురు చాక్లెట్, సాల్మన్, సార్డినెస్ మొదలైనవి. శాఖాహార ఆహారం మరియు వాపు శాఖాహార ఆహారం మరియు వాపుశాఖాహార ఆహారం మరియు వాపు శాఖాహార ఆహారం మరియు వాపుశాకాహారులకు ప్లాస్మా ౦౦ ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది మొత్తం ఆరోగ్యానికి సంకేతం మరియు తక్కువ మంటతో గుండె జబ్బులను నివారిస్తుంది. మీరు శాఖాహారం తీసుకున్నప్పుడు మంట తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మరియు ఈ రకమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్‌లో ఉన్నప్పుడు అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.






# సీక్వెల్ కోసం 3 ఏళ్లు ఆగాల్సిందే..?



తేజ సజ్జ మిరాయ్ సినిమా అతని ఖాతాలో మరో సూపర్ హిట్ ఇచ్చింది. యూఎస్ లో 1 మిలియన్ తో పాటు ఓవరాల్ గా 100 కోట్ల క్లబ్ లో చేరి అదరగొట్టేసింది. కార్తీక్ ఘట్టమనేని డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో తేజ సజ్జతో పాటు మంచు మనోజ్ కూడా నటించాడు. సినిమాలో తిరిక నాయర్, శ్రీయ శరణ్ లు ఇంపార్టెంట్ రోల్ చేశారు. సినిమాపై ముందు నుంచి బజ్ ఉండగా రిలీజైన మొదటి షో నుంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఐతే మిరాయ్ సినిమాలో ప్రభాస్ వాయిస్ ఓవర్ సినిమాకు హ్యూజ్ క్రేజ్ తీసుకొచ్చింది. రానా ఎంట్రీ కూడా సర్ ప్రైజ్.. సినిమా చూసిన రెబల్ ఫ్యాన్స్ ప్రభాస్ వాయిస్ ని సూపర్ ఎంజాయ్ చేశారు. ఐతే సినిమా చివర్లో మిరాయ్ 2 కూడా అనౌన్స్ చేశారు. అందులో రానా విలన్ గా నటిస్తాడన్న క్లూ కూడా ఇచ్చాడు. రానా ఎంట్రీ కూడా సినిమాలో సర్ ప్రైజ్ చేసింది. ఐతే అది ఎండ్ టైటిల్స్ లో కాకుండా ఇంకాస్త ముందు పెడితే బాగుంటుందని అనుకుంటున్నారు. ఇదిలాఉంటే మిరాయ్ 2 సినిమా అనౌన్స్ అయితే చేశారు కానీ అది చేయడానికి చాలా టైం పట్టేలా ఉందనిపిస్తుంది. ఎందుకంటే మిరాయ్ సీక్వెల్ కన్నా ముందు కార్తీక్ ఆల్రెడీ కమిటైన మెగాస్టార్ చిరంజీవి, బాబీ సినిమా కెమెరా వర్క్ చేయాలి. మరోపక్క తేజ సజ్జ ఆల్రెడీ జాంబి రెడ్డి 2 చేయాల్సి ఉంది. జాంబి రెడ్డి ఫుల్ లెంగ్త్ రోల్ కాగా.. జై హనుమాన్ అదే హనుమాన్ 2 సినిమాలో కూడా తేజ సజ్జ కచ్చితంగా ఉంటాడనిపిస్తుంది. ఈ రెండు సీక్వెల్స్ తీసిన తర్వాతే తేజ సజ్జ మిరాయ్ 2 చేసే ఛాన్స్ ఉంది. 2028 లో మిరాయ్ 2.. ఐతే కార్తీకేయ రీసెంట్ ఇంటర్వ్యూలో మిరాయ్ 2 కి రెండేళ్లు టైం పడుతుందని అన్నాడు. అంటే సినిమా సెట్స్ మీదకు వెళ్లడానికే దాదాపు 2027 దాకా వెళ్తుందట. నెక్స్ట్ సినిమా రిలీజ్ మరో ఏడాది అవుతుంది. సో 2028 లో మిరాయ్ 2 ఉండే ఛాన్స్ ఉంది. మిరాయ్ 2 చూడాలంటే మరో 3 ఏళ్లు వెయిట్ చేయాల్సి ఉంటుంది. తప్పకుండా మిరాయ్ 2 మరో లెవెల్ లో ఉంటుందని అంటున్నాడు కార్తీక్ ఘట్టమనేని. తేజ సజ్జ కూడా ఈ 2, 3 ఏళ్లలో జాంబి రెడ్డి 2తో పాటు జై హనుమాన్ పూర్తి చేస్తాడు. మిరాయ్ 2 లో తేజ సజ్జ రానాతో ఢీ కొడుతున్నాడు. మిరాయ్ 1 లో మంచు మనోజ్ ని ఢీ కొట్టిన తేజ ఈసారి భళ్లాలదేవతో ఫైట్ చేయబోతున్నాడు.



# జాన్వీ జీవితంలో గొప్ప రివార్డు



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కలిసి కాలు కదిపిన నాటు నాటు సాంగ్ ఆస్కార్ కు ఎంపికై, ఆఖరికి అవార్డును కూడా దక్కించుకుంది. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఆర్ఆర్ లోని సాంగ్ ను గతేడాది ఆస్కార్ వరించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి ఇండియా తరపున తర్వాతి ఆస్కార్ అందుకోబోయేదెవరని అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఆస్కార్ లో ఎంట్రీ సాధించిన హోమ్ బౌండ్ ఈ నేపథ్యంలో ఇప్పుడు జాన్వీ కపూర్ నటించిన హోమ్ బౌండ్ సినిమా ఆస్కార్ లో ఎంట్రీ దక్కించుకోవడం విశేషంగా మారింది. నీరజ్ గైవాన్ దర్శకత్వంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జత్వా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా 2026 అకాడమి అవార్డుల్లో ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో అఫీషియల్ ఎంట్రీ దక్కించుకున్నట్టు ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. దీంతో హోమ్ బౌండ్ చిత్ర యూనిట్ ఎంతో ఎగ్జైట్ అవుతూ ఆ సక్సెస్ ను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటూ తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. నార్త్ ఇండియాలో ఓ చిన్న గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పోలీసులు కావాలని కలలు కంటారు. చిన్నప్పట్నుంచి కుల వివక్ష ఎదుర్కొన్న వాళ్లు పోలీసులైతే సమాజంలో ప్రతీ ఒక్కరి నుంచి గౌరవం దక్కుతుందని భావిస్తారు. పోలీస్ కావాలనే తమ టార్గెట్ ను చేరుకునే ప్రయత్నంలో వారిద్దరి జర్నీ, ఆ జర్నీలో వారి ఇబ్బందుల నేపథ్యంలో హోమ్ బౌండ్ తెరకెక్కింది. ఇప్పటికే ఇంటర్నేషనల్ లెవెల్ లో గుర్తింపు ఈ సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉందని చెప్తున్న జాన్వీ కపూర్, హోమ్ బౌండ్ ను తన జీవితానికి ఓ గొప్ప రివార్డుగా భావిస్తున్నట్టు తెలిపారు. కాగా ఇప్పటికే హోమ్ బౌండ్ సినిమా ఇంటర్నేషనల్ గుర్తింపును పొందింది. మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో ఈ సినిమా స్క్రీనింగ్ జరగ్గా, సినిమా చూశాక అందరూ దీనికి స్టాండింగ్ ఓవియేషన్ ఇచ్చారు. ఆ తర్వాత టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో పీపుల్స్ ఛాయిస్ విభాగంలో సెకండ్ రన్నరప్ అవార్డును కూడా దక్కించుకుంది హోమ్ బౌండ్. బాలీవుడ్ ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించిన ఈ సినిమా ఆస్కార్ కు నామినేట్ అవడంతో తన టీమ్ ను అభినందిస్తూ, ఇదొక పెద్ద గౌరవం అని ఆయన తెలిపారు. అకాడమి అవార్డుల ఫైనల్ షార్ట్ లిస్ట్ లో చోటు కోసం ఈ సినిమా 100కి పైగా ఇంటర్నేషనల్ సినిమాలతో పోటీ పడనుంది. మరి ఆర్ఆర్ఆర్ తర్వాత ఇండియాకు ఆస్కార్ ను తెచ్చే సినిమాగా హోమ్ బౌండ్ నిలుస్తుందో లేదో చూడాలి. అయితే కెరీర్ ను స్టార్ట్ చేసి పలు సినిమాలు చేసినప్పటికీ జాన్వీకి ఇప్పటివరకు గర్వంగా చెప్పుకోదగ్గ సినిమా ఒక్కటీ పడలేదు. అలాంటి టైమ్ లో అమ్మడు నటించిన హోమ్ బౌండ్ ఆస్కార్ కు ఎంపికవడం జాన్వీకి, తన కెరీర్ కు మంచి బూస్టప్ ను ఇస్తుంది. ఈ జోష్ లో జాన్వీ తన కెరీర్లో మరిన్ని మంచి కథలను ఎంపిక చేసుకునే వీలుంది. కాగా హోమ్ బౌండ్ సినిమా సెప్టెంబర్ 26న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఆస్కార్ ఎంట్రీ నేపథ్యంలో ఈ సినిమాపై ఆడియన్స్ లో స్పెషల్ ఇంట్రెస్ట్ ఏర్పడే అవకాశముంది.




# లిటిల్ హార్ట్స్.. ఓవర్సీస్ లెక్క ఎంతవరకు వచ్చిందంటే?

లిటిల్ హార్ట్స్.. కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా ఆ మూవీ కోసమే చర్చ నడుస్తోంది. చిన్న సినిమాగా విడుదలైన ఆ రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా.. పెద్ద విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను అందుకుంటోంది. ఇప్పటికే ఎన్నో రికార్డులు బద్దలు కొట్టి.. సరికొత్త రికార్డులు నెలకొల్పుతోంది. ఎన్నో ఫీట్లను సాధిస్తోంది. తెలుగు రాష్ట్రాలతోపాటు ఓవర్సీస్ లో కూడా లిటిల్ హార్ట్స్ మూవీ దూసుకుపోతోంది. రిలీజ్ అయిన తొలి రోజు నుంచి ఓ రేంజ్ లో కలెక్షన్లు సాధిస్తోంది. నెవ్వర్ బిఫోర్ అనేలా సందడి చేస్తోంది. తాజాగా సినిమా అరుదైన ఘనతను అందుకుంది. నార్త్ అమెరికాలో వన్ మిలియన్ డాలర్స్ క్లబ్ లోకి చేరి లిటిల్ హార్ట్స్ ఔరా అనిపించింది. మొత్తానికి ఒక ప్రతిష్టాత్మక మైలురాయిని అందుకుని.. అతిపెద్ద బ్లాక్ బస్టర్స్ లో ఒకటిగా నిలిచింది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలకు ఎల్లప్పుడూ తెలుగు డయాస్పోరా నుంచి అద్భుతమైన రెస్పాన్స్ లభిస్తుందని నిరూపించింది. లిటిల్ హార్ట్స్ వంటి చిన్న సినిమాలు ఇప్పటి వరకు చాలా తక్కువగా వన్ మిలియన్ డాలర్ క్లబ్ ఫీట్ ను అందుకున్నాయి. అదే సమయంలో ఇప్పటివరకు లిటిల్ హార్ట్స్ మూవీ ఇండియాలో రూ.24.90 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఓవర్సీస్ నుంచి రూ.9 కోట్లకు పైగా వరకు వసూలు చేసినట్లు సమాచారం. వరల్డ్ వైడ్ గా ఇప్పటి వరకు రూ.34 కోట్ల గ్రాస్ వసూలు చేసిందని.. రూ.30 కోట్ల లాభాన్ని అందుకుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాగా సినిమా విషయానికొస్తే.. 90బ మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ ఫేమ్ మౌళి తనుజ్, అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ మూవీ ఫేమ్ శివాని నాగారం లీడ్ రోల్స్ లో నటించారు. రాజీవ్ కనకాల, నరేష్, వాసుకి, సత్య కృష్ణన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. యంగ్ డైరెక్టర్ సాయి మార్తాండ్ సినిమాకు దర్శకత్వం వహించారు. 90బ మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ నిర్మాతగా వ్యవహరించారు. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై ఆయన రూపొందించగా.. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్లు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేశారు. వరల్డ్ వైడ్ గా సెప్టెంబర్ 5న గ్రాండ్ గా రిలీజ్ చేశారు. భారీ హిట్ ను సొంతం చేసుకున్నారు. పెద్ద ఎత్తున ప్రాఫిట్స్ అందుకుంటున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**